

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 210



విజయవాడ, గురువారం 4-11-1965 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 8 పైసలు

యుద్ధవిరమణతర్వాత ఆక్రమించిన ప్రాంతాలనుంచి పాక్ గెంటివేత

అవసరమైన చర్యలన్నీ తీసుకొనగలమని ప్రధాని శాస్త్రి ప్రకటన

పాకిస్తాన్ దాడులను తిప్పికొట్టడంలో భారత్ వైఖరికి తిరుగులేదని వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 3 :

సెప్టెంబరు 23 న యుద్ధ విరమణ జరిగిన అనంతరం భారత భూభాగంలో పాకిస్తాన్ ఆక్రమించుకొన్న ప్రాంతాల నుంచి, పాక్ సేనలను గెంటివేయడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకోవగలమని ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేటి రాత్రి ఆర్కిడ్ ఎటాటించారు.

ఢిల్లీ నగరంలోని కైజర్ జుబ్లీ పబ్లిక్ పంక్షన్ లో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో శ్రీ శాస్త్రి ప్రసంగిస్తూ - జాలత్—పాక్ పరాటంపై భద్రతా మండలి తీసుకొనే నిర్ణయంపై తాము ఇప్పుడేమీ చెప్పనని అంటే పాకిస్తాన్ చేత యుద్ధ విరమణను ఖచ్చితంగా పాటించ జేయడం మండలి కర్తవ్యమని సమితి ప్రధాన కార్యదర్శి బాధ్యత అని మాత్రం తాను స్పష్టం చేయగలమన్నారు.

భద్రతామండలి ఏలాంటి నిర్ణయం చేసినప్పటికీ కాశ్మీర్‌లో లేదా రాజస్థాన్‌లో లేదా ఏ ఇతర ప్రాంతంలోనైనా భారత భూభాగాన్ని, (పాకిస్తాన్) ఆక్రమించుకొనడానికి తాను అంగీకరించబోనని అయన ఖచ్చితంగా చెప్పారు.

యుద్ధ విరమణ తర్వాత భారత్ భూభాగంలోకి చొచ్చుకు రావడానికి లేదా ఆక్రమణ ప్రదేశాలను పాకిస్తాన్ ప్రదర్శించడం "భారత్‌పై ఆక్రమణ" కాగలదని అది కేవలం తప్పు మాత్రమే కాక కప్పిపుచ్చుకుంటూ కొనసాగించిన చర్య కాగలదని కూడా ప్రధాని అన్నారు.

భారత్ ఆగ్ర స్థావరాలపై పాకిస్తాన్ నిరంతరం కొనసాగిస్తున్న దాడులను గురించి ప్రధాని ప్రస్తావిస్తూ కావాలని చేస్తున్న ఈ దాడులను భారత్ తప్పనిసరిగా త్రిప్పికొట్టవలసి వస్తున్నదన్నారు. చివరకు ఏమి జరిగినా లెక్క చేయకుండా ఈ విషయంలో ఇక ముందు కూడా ఈ వైఖరినే భారత్ అనుసరించి తీరగలదన్నారు.

యుద్ధ విరమణ దశలో ఇటాంటివి జరిగి కూడా చూచి తమకుగల గురుతర బాధ్యతను నిర్వహించ వలసిన ధర్మం భద్రతా సంఘం మీదను, సమితి కార్యదర్శి మీదను, సమితి పరిశీలకుల మీదను కలదని కూడా ప్రధాని అన్నారు.

హరిజనులకు ఇండ్ల స్థలాలు

ఈఏడాది బడ్జెట్‌లో రు 20లక్షలు కేటాయింపు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 3 : హరిజనులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి 20 లక్షల రూపాయలను ఈ ఏడాది బడ్జెట్‌లో కేటాయించడం జరిగిందని, మరో 30 లక్షల రూపాయలు ఈ ఏడాదికి కనీసం అవసరము ఉంటుందని సాంఘిక సంక్షేమ శాఖామంత్రిణి శ్రీమతి టి.ఎన్. సదాలక్ష్మి ఈ వేళ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెల్పారు.

హరిజన సమితి గృహంలో ఉరేటులు నంబర్ విద్యార్థులకు నెలసరి ఉపకార వేతనం 15 రూపాయలనుంచి రు20లు వరకు, విద్యార్థినులకు 21 రూపాయలవరకు హెచ్చించ బడిందని అమె చెప్పారు.

హరిజనులు చాలామంది సైనికులుగా చేరారు కనుక వారి సంక్షేమానికు కేటాయించే మొత్తాలు ఎంతమాత్రం తగ్గదని అమె అన్నారు.

పట్నాయక్, మిత్రాలపై చట్టబద్ధంగా చర్య

లోక సభలో తిరిగి ప్రతిపక్షాల విజ్ఞప్తి: ప్రధాని హామీ అమలు చేస్తామని నందా జవాబు

న్యూఢిల్లీ, నవంబరు 3 :

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రులు శ్రీ బి. పట్నాయక్, శ్రీ బిరేకిమిత్రాగారలపై కేంద్ర నేర పరిశోధనసంస్థ సమర్పించిన నివేదిక దృష్ట్యా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని లోక సభలో నేడు ప్రతిపక్షాలవారు తిరిగి కోరారు.

కొన్ని ప్రభుత్వ లావాదేవీలలో శ్రీ పట్నాయక్, శ్రీ మిత్రాఇరుక్కున్నట్లు ఒరిస్సా శాసన సభకు సమర్పించబడిన ప్రత్యేక ఆడిట్ నివేదిక దృష్ట్యా కూడా వారిపై చర్య తీసుకోవాలని ప్రతిపక్షాలవారు కోరారు.

ఇవాళ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఎస్. ఎస్. ద్వివేదీ చేసిన ఈ సూచనను శ్రీయుతులు హిరేన్ ముఖర్జీ, ఎస్. జి. రంగా, యు. ఎం. త్రివేదీ, హెచ్. వి. కామత్ గారలతో సహా పెక్కు మంది సమర్థించారు.

ఆడిటర్ జనరల్ నివేదిక లభ్యమయిన తర్వాత చర్యలు తీసుకోగలమని గత మార్చి 16 వ తేదీన ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి యిచ్చిన హామీని సభ్యులు పునశ్చరణ చేశారు.

ప్రధాన మంత్రి హామీని అమలు జరుగలదని దేశీయోంగ మంత్రి శ్రీ జి. ఎల్. నందా విస్పష్టంగా చెప్పారు. అయితే చర్య తీసుకునేముందు అవసరమైన విధానాలన్నీ పూర్తి కావలసిన అవసరం వుందన్నారు.

ఆడిటర్ జనరల్ నివేదికను ఒరిస్సా పబ్లిక్ అకౌంట్స్ సంఘం పరిశీలిస్తోందని, అది పూర్తి కావాలని శ్రీ నందా అన్నారు.

శ్రీ పట్నాయక్, శ్రీ మిత్రాగారలపై ఆరోపణలనుదర్యాప్తు చేసేందుకు ఒక విచారణ సంఘాన్ని ఏర్పాటు చేయా లని ప్రతి పక్ష సభ్యులు లోగడ సూచనసమితిలో ప్రస్తావించారు.

పబ్లిక్ అకౌంట్స్ సంఘం ఆడిట్ నివేదిక పరిశీలించిన తర్వాత మాత్రమే ప్రతిపక్ష సభ్యుల సూచన పరిశీలించగలమని, ఇప్పుడేమీ చెప్పజాలమని దేశీయోంగ శాఖ సహాయ మంత్రి శ్రీ పతి తెల్పారు.

మంత్రివర్గ ఉపసంఘం పేర్కొన్నట్లుగా మాజీ ముఖ్యమంత్రుల లిరువురూ నేరస్థులని ప్రభుత్వం ఒప్పుకున్నట్లయితే వారు ఈ ప్రభుత్వ పదవిని చేపట్టకుండానే శాశ్వతంగా నిషేధించడానికి సంకల్పించారా ?అని శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించారు.

రాజకీయచర్య లోగడే తీసుకోబడినదని, చట్ట రీత్యా చర్యలు తర్వాత తీసుకుంటామని శ్రీ పతి తెల్పారు.

గ్రామోద్యోగుల భవితవ్యం

ప్రభుత్వంఇంకా నిర్ణయం తీసుకోలేదని వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 3:

రాష్ట్రంలోని గ్రామోద్యోగుల భవిష్యత్తుపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం ఏదీ చేయలేదనీ, దీనిని శ్రద్ధగా పరిశీలించిన అనంతరం నిర్ణయాన్ని తీసుకోగలమనీ రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రకటించారు.

ఇదివరలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండు సంఘాల సిఫార్సులలో కొన్నిటిని ప్రభుత్వం ఆమోదించి, అమలు చేసింది.

గత ఆదివారంనాడు తెలంగాణా గ్రామ్ పంచాయతీ వర్కర్స్ సమావేశంలో మాట్లాడుతూ రెవెన్యూ మంత్రి పై విధంగా చెప్పారు. 'తెలంగాణా పంచాయతీ వర్కర్' అనే ఈ సంఘం పక్షాన ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు విడుదల చేశారు.

గ్రామోద్యోగుల వారసత్వం హక్కు పునరుద్ధరణపై రెండుఅభిప్రాయాలున్నాయంటూ పాలకప్రతిని ఉంచాలని ఒకవర్గం కోరుతుండగా, దానిస్థానే మరో ఉత్తమ విధానాన్ని ప్రవేశపెట్టాలని రెండవ వర్గం కోరుతోందని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

ప్రభుత్వం ఈ విషయంలో—ముఖ్యంగా తెలంగాణా వర్కర్స్ విషయంలో—వారు ఈ విషయంపై హైకోర్టుకు వెళ్లనందున ప్రభుత్వం ఖరారు నిర్ణయాన్ని తీసుకోలేదని ఆయన చెప్పారు.

బంగారపు బాండ్లలో పెట్టుబడులు: మినహాయింపులు కలుగచేస్తూ బిల్లు

న్యూఢిల్లీ, నవంబర్ 3—రక్షణబుణాలలో 15 ఏళ్ల బంగారపు బాండ్లలో పెట్టుబడి పెట్టేవారికి కొన్ని మినహాయింపులు కలుగజేసే బిల్లును ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి నేడు లోక్ సభలో ప్రవేశపెట్టారు.

అక్టోబర్ 19 వ తేదీన రాష్ట్రపతి జారీ చేసిన ఆర్డినెన్స్ స్థానే ఈ బిల్లును ప్రవేశపెట్టారు.

బంగారపు బాండ్లలో పెట్టుబడి పెట్టే వారికి ముఖ్యంగా ఈ క్రింది సౌకర్యాలు కలుగజేశారు.

వీటిపై వచ్చే ఆదాయానికి రాబడి పన్ను విధించరు. సాలీనా ఐదు కిలో గ్రాముల బంగారంవరకు సంపద పన్ను, బహుమతి పన్ను ఉండదు, ఏభై కిలో గ్రాములవరకు మొదటి తరహా ఎస్టేట్ సుంకం ఉండదు.

ముఖ్యమంత్రి దంపతుల ఆదర్శం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు నవంబర్ 3 : జాతీయ రక్షణ బుణాలకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి 1000 రూపాయలు, జాతీయ బంగారం బాండ్లకు ముఖ్యమంత్రి సతీమణి శ్రీమతి రాధమ్మ 196 గ్రాముల బంగారం నేడు హైదరాబాద్ స్టేటు బ్యాంకులో పలువురి సమక్షంలో సమర్పించారు.

జాతీయ రక్షణ బుణానికి 1/3 శాతం వడ్డీ బంగారం బాండ్లకు 1/4 శాతం వడ్డీ యివ్వబడుతుంది.

శ్రీమతి రాధమ్మ సమర్పించిన బంగారపు పన్నులలో గాజులు, గొలుసులు, చెవి కమ్మలూ ఉన్నాయి.

స్టేటు బ్యాంకుకు సతీ సమేతంగా ముఖ్యమంత్రి వచ్చినప్పుడు వారికి జనరల్ మేనేజర్ శ్రీ పి. సీతాపతిరావు స్వాగతం చెప్పారు.

అధిక-హారోత్పత్తికి రాష్ట్రంలో కృషి

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు, నవంబరు 3 . రాష్ట్రంలో ఆహారధాన్యాల అధికోత్పత్తికి ప్రభుత్వం అనేకచర్యలు తీసుకుంటున్నదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

'ఆంధ్రప్రదేశ్' నవంబరు సంచికలో ఆహారరంగంపై ముఖ్యమంత్రి వ్రాసిన వ్యాసంలో యీ విషయం పేర్కొన్నారు.

ఆహారధాన్యాల వినియోగాన్ని తగ్గించి, వాటిబదులుగా ఉపయోగించడానికి మార్గాలను, పండ్లను అధికంగా పండించేందుకు నీటివనరులను ఉపయోగించగల పన్నారు. రాష్ట్రంలో అసంఖ్యాకమైన చెరువులతోపాటు అరుదందలమైన తీర ప్రాంతం ఉన్నదనీ, మాంసాహారులకు ఆహార ధాన్యాలకు బదులు చేపలు ప్రత్యామ్నాయ ఆహారమనీ, అందువల్ల మత్స్యపరిశ్రమను అభివృద్ధి చేయాలనీ అన్నారు.

మనది మిగులు రాష్ట్రమైనా ఇతర రాష్ట్రాలతోపాటు మన ప్రధాన పట్టణాలలో రేషనింగును అమలుచేయడానికి అంగీకరించామనీ, దీనిని ప్రజలు అమోదిస్తారనే భావిస్తున్నామనీ పేర్కొన్నారు.

వారానికొకపూట ఉపవాసం చేయాలన్న ఉద్యమాన్ని సఫలం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అధికాహారోత్పత్తికి అవసరమైన సరుపాయాలన్నిటినీ ప్రభుత్వం కలుగజేయవలసిఉన్న దన్నారు. అధికోత్పత్తి కృషిద్వారా రాష్ట్రంలోని ధాన్యాలను పరింత ఎక్కువగా ఇతర రాష్ట్రాలకు సరఫరా చేయవచ్చునన్నారు.

యుద్ధరంగంలో జవానుల మాదిరిగా, ఆహారరంగంలో రైతులు కృషిచేయాలన్నారు.

ప్రణాళికలు, విధానాలు పునః పరిశీలన

వివిధ శాఖలకు ప్రధాని ఆదేశం: లోక్‌సభలో మంత్రి శ్రీ హాథీ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 3 : ఇటీవల పొందిన అనుభవం దృష్ట్యాను, భావి అవసరాల దృష్ట్యాను అన్ని మంత్రిత్వ శాఖలు, విభాగాలు, తమ తమ విధానాలు, ప్రణాళికలను గురించి తిరిగి త్వరలగలిని మదింపుచేయాలని ప్రధానమంత్రి ఇటీవల ఆదేశించారు.

దేశీయాంగ శాఖలో మంత్రి శ్రీ జి.ఎల్. పథీ నేడు లోక్‌సభలో ఈ విషయాన్ని వెల్లడించారు.

పాకిస్తాన్ దురాక్రమణ సందర్భంగా ప్రభుత్వము తన పరిపాలనా యంత్రాంగాన్ని ఏ విధంగా పునర్వ్యవస్థీకరించినదీ తెలియజేసే ఒక ప్రకటనను శ్రీ పథీ సభవారి ముందుంచారు.

అత్యవసరంగా నిర్ణయం తీసుకొనవలసి ఉన్న అంశాన్ని గురించి పరిశీలన జరిపి త్వరితగతిని ఒక నిర్ణయం తీసుకొనజేటట్లు చేయడానికి, వివిధ మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయాన్ని సాధించడానికి వీలుగా మంత్రివర్గ కార్యదర్శి అధ్యక్షతన సీనియర్ కార్యదర్శులతో ఒక సంఘాన్ని నియమించినట్లు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

త్వరితగతిని నిర్ణయాలను తీసుకొనడానికి, అత్యంత పరిస్థితి అవసరాలకు తగినట్లుగా అన్ని స్థాయిలలోను పరిపాలనను క్రమబద్ధం చేయడానికి, ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా పని జరిగేటట్లు చూడడానికి అన్ని మంత్రిత్వ శాఖలు, విభాగాలు తమ పరిపాలనా పద్ధతులను, విధానాలను అభివృద్ధిపరచాలని సూచించడం జరిగింది.

లక్షణ అవసరాల విషయంలో వీలయ సంభవరకు స్వయం పోషకత్వానికి హెచ్చు ప్రాధాన్యాన్ని ఇవ్వడం జరిగిందని, ప్రకటనలో తెలిపారు.

దిగుమతులకు ప్రత్యామ్నాయం పద్ధతులను కనుగొనే విషయంలో వివిధ చర్యలు అనుసరించడం ప్రారంభించినట్లు, ఇందుకోసం రక్షణ మంత్రిత్వశాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటనలో వివరించారు. లక్షణావసరాలను తీర్చడానికి దేశంలో లభ్యమయ్యే ఉత్పత్తి స్తోమతును గరిష్ట స్థాయిలో వినియోగించడంలో జరిగే కృషిని ఈ కొత్త విభాగం సమన్వయపరుస్తుంది.

ప్రణాళికలో లక్షణావసరాలకు ప్రాధాన్యం ఇచ్చే నిమిత్తం దానిని సమీక్షించడం జరుగుతున్నది. ప్రణాళికాశాఖామంత్రి నవంబర్ నాల్గవ తేదీన ఈ విషయమై లోక్‌సభలో సమగ్రమైన ప్రకటనను చేస్తారు. అధికాహారోత్పత్తి సాధనకు స్వల్పకాలిక చర్యలను అమలు జరపడానికి ఎక్కువ ప్రాముఖ్యాన్ని ఇస్తున్నారు.

ధాన్య సేకరణ, రేషనింగ్ సమస్యలు: ప్రతిపక్షాలతో చర్చ

శనివారంనాడు ఢిల్లీలో సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 3 :

లక్షకు మించి జనాభాగల పట్టణాలలో రేషనింగ్ ప్రవేశపెట్టడం, ధాన్య సేకరణ కార్యక్రమం తీవ్రం చేయడం మున్నగు అంశాలపై శనివారంనాడు పార్లమెంటులోని అన్ని పార్టీలు, వర్గాల నాయకులతో చర్చలు జరుపుతారు.

దేశంలో కొనుగోలుశక్తి అధికంగల ప్రాంతాలలో ఆహారధాన్యాలు దాచివేయబడకుండా చూడడం రేషనింగ్ లక్ష్యం. ధాన్య సేకరణ విషయంలో ఉత్పత్తిదారులపై అనుసరించవలసిన అమలు చేయవలసిన రాష్ట్రాలకు సూచించడం జరిగింది. గరిష్ఠస్థాయిని ధాన్య సేకరణకు మిగులు రాష్ట్రాలు లక్ష్యసాధనకు కృషిచేయాలని, లోటురాష్ట్రాలు కూడా తమ ప్రాంతాలలో మిగులు ఉన్నవారివద్దనుంచి ధాన్యం సేకరించాలని సూచించడం జరిగింది.

గ్రేడ్‌లవారీ అనుమతి ప్రవేశపెట్టేందుకై వివిధ గ్రామాలలో ఉత్పత్తిదారుల జాబితాను సిద్ధం చేయడానికై పరిపాలనా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్రాలను కోరడం జరిగింది.

పొదుపుచర్యల విషయంలో కేంద్రం రెండుసమూహాలుగా ఉత్తర్వులు చేసింది. ఒకటి వివాహాదిశుభకార్యాలలో చేసే విందులలో అతిథుల సంఖ్య తగ్గించడం, రెండవది భోజనంలో వంటకాలపై పరిమితి విధించడం.

ఆహారధాన్యాల వినియోగంలో పొదుపు చేయవలసిందిగా ప్రజలను కోరుతూ, కేంద్ర రాష్ట్రాలు పెద్దఎత్తున ప్రచారం చేయాలని కూడా తలంపెట్టబడింది.

అత్యవసర ఆహారప్రణాళికను గురించిచర్చించేందుకై పార్లమెంటులోని అన్ని పార్టీలు, వర్గాల నాయకుల సమావేశం శనివారంనాడు జరుగుతుంది.

కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి పార్లమెంటు అధ్యక్షులు హాజరయ్యారు.

రైతుల స్థితిగతుల విచారణకు సంఘం

— తిమ్మారెడ్డి సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 3 : రైతు స్థితిగతులను విచారించడానికి వ్యవసాయ విచారణ సంఘాన్ని కేంద్రప్రభుత్వం వెంటనే నియమించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నేడు కోరారు.

రాష్ట్రంలో మెట్ట తాలూకాలలోను రాయలసీమలోనుగల క్షామ పరిస్థితులు ముఖ్యమంత్రిని కలవరపెట్టినవనీ, వారు చిత్తూరు బిల్లాలోను, అర్థికమంత్రి కడప బిల్లాలోను పర్యటించి తగు చర్యలు తీసుకోవలసిందని ఇవ్వాళ గాంధి భవనంలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

ప్రధానమంత్రి ఇక్కడకు వచ్చినప్పుడు దాదాపు వందమందితో ఒక రాయబార వర్గం కలుసుకోనున్నదన్నారు.

గత రెండు రోజులలోను జరిగిన రైతు గోష్ఠిలో ముఖ్యమంత్రి రెడ్ టేప్‌ను తగ్గించి అనేక వ్యవహారాలలో త్వరిత నిర్ణయం చేయటం చాలా ప్రశంసనీయమనీ అతిగ్రాండర్ చక్రవర్తి చూపించిన ప్రతిభను పెంచుదలను ఆయన చూపించాలనీ శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

శ్రీ తిమ్మారెడ్డి ఇంకా ఇలా చెప్పారు : "రైతులందరి ఆదాయాన్ని సుమారు 50 శాతం రూపాయలవరకు హెచ్చుగా చేస్తున్నట్లు పరిశీలించి రైతుల కష్టాలను గమనించాలని చెప్పటం హర్షనీయం. డెల్టా రైతుల సమస్యలను కూలంకషంగా చర్చించారు. గుంటూరు చానెల్ పథకం తదుపరియైనా అలస్యం అవుతోంది. కృష్ణా గోదావరి పెద్ద కాల్వల మొగల్లో మేటవేసిన మట్టిని తొలగించటానికి బుల్‌డోజర్లు లేకపోతే కూలీలతో తీసివేయాలని నిర్ణయించటంవల్ల పంట హెచ్చు రావటానికి తోడ్పడుతోంది."

న్యూయార్క్ వస్తు మార్కెట్

న్యూయార్క్,	నవంబర్ : 3	
ప్రారంభం ధర	27.35	
ముగింపు ధర	.	

ప్రధాని శాస్త్రితో రాజాజీ సమావేశం

న్యూఢిల్లీ, నవంబర్ 3 : స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారినేడు ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిని కలుసుకుని సంతోషకరంగా సంభాషించారు.

—:o:—

వార్ధాగంజ్‌కు రాష్ట్రపతి రాక

వార్ధాగంజు నవంబర్ 3 : రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేటి ఉదయం నాగపూర్‌నుంచి కారులో ఇక్కడకు వచ్చారు. ఆపంఖ్యాకమైన జనసందోహం ఆయనకు అపూర్వ స్వాగత మిచ్చారు.

రాష్ట్ర గవర్నర్ డాక్టర్ పి.వి. చెరియన్, ముఖ్యమంత్రి శ్రీ వి.పి. నాయక్‌లు కూడా రాష్ట్రపతి వెంట వచ్చారు.

ప్రెస్ కౌన్సిల్ బిల్లు: లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబర్ 3 : లోక్ సభ నేడు ప్రెస్ కౌన్సిల్ బిల్లును ఆమోదించింది. రాజ్య సభ ఇదివరకే ఈ బిల్లుకు ఆమోదం తెలిపింది.

భద్రతా మండలి సమావేశం తిరిగి వాయిదా

న్యూయార్క్, నవంబర్ 3: భారత్, పాకిస్తాన్‌కి సంబంధించిన తీర్మానాన్ని రూపొందించడంలో భద్రతామండలి సభ్యుల మధ్య రహస్య ఒప్పందం కుదరనందువల్ల మండలి సమావేశం నేడుగూడా వాయిదా పడింది. మండలి తిరిగి ఎప్పుడు సమావేశమయ్యేది నిర్ణయించలేదు.

హైదరాబాద్, నవంబర్ 3 : అహమ్మదాబాద్‌లోని నేషనల్ ఫిజికల్ లేబరేటరీ డైరెక్టరు డా. కె.ఎస్. రామనాథన్ నవంబర్ ఎనిమిది, పది తేదీలలో ఇక్కడ ప్రెస్ ముఖరం రూపు ఉపన్యాసాలు ఇస్తారు.

గత సంవత్సరం ఈ ఉపన్యాస కార్యక్రమాన్ని బయో ఫిజికల్ సంఘం ఏర్పాటుచేసింది.

రాజస్థాన్ గ్రామీణులు ఉక్షణసంబ్రమ శ్రీ చవాలు అధ్యక్షతన 50 మంది పథి పురులతో ఇటీవలి ఢిల్లీలో ఒక బహిరంగ సభలో పాల్గొనడానికి బయలుదేరి వెళ్లిన సందర్భంలో తీసిన ఫోటో



[illegible] నెల్లూరు, [illegible] కేంద్ర ప్రభుత్వం చే నిర్వహింపబడు కోర్సు. ప్రభుత్వ పర్మిటు పొందింది. కోర్సు కాలవ్యవధి 8 నెలలు మాత్రమే. శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్రభుత్వోద్యోగము లభిస్తుంది. S. S. L. C. పాసైన మెట్రిక్యులేషన్ పర్మిట్ అయినవారు తప్పక చేరవచ్చును. కొద్ది సీట్లు గలవు. ప్రవేశపెట్టడకు 0—50 పైసలు, అప్లికేషన్ ఫారములకు రు. 3 ఎం. ఒ. పంపవలెను. 29—10—65 తారీఖున తరగతులు ప్రారంభమైనది. ఆలస్యంగా వచ్చు విద్యార్థులకు ప్రవేశ మీయబడదు.

The Manager, 16/112, Trunk Road, Opposite Co-operative Town Bank, Nellore (A. P.)

సి. పి. డబ్ల్యు. డి. నాగపూర్

ఈ క్రింది నిర్మాణపు పనులకు, సివిల్ క్యూటివ్ ఇంజనీరు, నాగపూరు సెంట్రల్ డివిజన్, సి. పి. డబ్ల్యు. డి., నాగపూరు వారి చేత టెండర్లు మరల దాఖలుచేయు కోరబడుచున్నవి. (1) పరంగల్లునందు సెంట్రల్ వేర్‌హౌస్‌వద్ద 45 ఆర్. సి. సి. పెర్సనల్ బిస్ నిర్మించుట. ఎస్టిమేటు ఖరీదు రు. 222136 (2) హైదరాబాదునందు పబ్లిక్ టెయినింగ్ డైరెక్టరేట్ లాండ్ రీటివల్ సర్కిల్ వారికి ప్రొడక్షన్ అండ్ టెయినింగ్ సెంటర్ నిర్మించుట. ఎస్. పి. 60 యొకరముల భూమిని అభివృద్ధి చేయుట చదునుచేయుట, గట్టిపరుచుట. ఎస్టిమేటు ఖరీదు రు. 461452—ఒక్కొక్క బంగాళాదుంప యొక్క టెండరు ఫారము పెట్టుటకు రు15— చెల్లింపు13—11—65వరకు పొందవచ్చును. టెండర్లు హైదరాబాద్‌లో అందుకొను ఆఖరు తేది 15—11—65 సా. 3 గంటలు. ఇతర వివరములకు5—6—65మరియు6—10—65 తేదీల ఇండియన్ ట్రేడ్ జర్నల్స్‌కు పరుగన 1, 2 అంటుటములకై చూడండి.

DA—11(793)/65

ప్రొద్దుటూరు మునిసిపాలిటీ

సవరణ నోటీసు

11—9—65 వ తేదీ గల ఆంధ్రపత్రిక యొక్క రెండవ పేజీలోని మొదటి కాలములో ప్రకటించబడిన లౌటు ప్లానింగ్ స్కీము నెం. 4 యొక్క నోటిఫికేషనులో ఈ దిగువ సవరించబడిన సవరణను గమనించవలెను.

"ఆంధ్రప్రదేశ్ లౌటు ప్లానింగ్ 49 వ చట్టాల క్రింద ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో 29—7—65వ తేదీన" అనుటకు బదులు "ఆంధ్రప్రదేశ్ లౌటు ప్లానింగ్ 49 వ చట్టాల క్రింద ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో 4—7—63 వ తేదీన" అని యుండవలెను.

(సం) పి. ఆర్. మోహన్ రావు,

సెక్రటరి ఇన్‌ఛార్జి, ప్రొద్దుటూరు.



విశ్వేశ్వరరావు మార్కెట్ నుండినుంచి మెయిన్ కెనాల్ వరకుగా పోయే విజయవాడ—హైదరాబాదు రోడ్డుపైన ట్రాఫిక్ స్తంభనం. సుమారు ఒకటిన్నర ఫర్లాంగుగా వున్న ఈ రోడ్డు దాటడానికి గంటకు పైగా పట్టడం ప్రయాణీకులకు నిత్యానుభవం.

విజయవాడలో ట్రాఫిక్ దుస్థితి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి] విజయవాడ, అక్టోబర్ 31 :

విజయవాడ వంటి రద్దీ పట్టణం ఆంధ్రప్రదేశ్ లో మరొకటి లేదేమో! కొళాయిల దగ్గిర రద్దీ, రైళ్ళు, బస్సులలో రద్దీ; రోడ్లపైన మరీ రద్దీ. ఎక్కడ చూచినా రద్దీయే! ముఖ్యంగా యీ ట్రాఫిక్ రద్దీ పట్టణానికి ఒక సమస్య. పాలకులకు ఒక సవాల్.

దక్షిణాన ఉన్న కృష్ణానది, పశ్చిమాన ఉన్న పర్వతశ్రేణి పట్టణాన్ని కుదించేసింది. పట్టణ మధ్యలో నిర్మాణమైన రైలు మార్గం రాకపోకలకు బంధ చేసింది. మూడు కాలవల మధ్య విస్తరించిన విజయవాడ (2) భాగంలో అంతరాయం లేకుండా ప్రజలకు సౌకర్యం కలుగ చేయటం అధికారుల సామర్థ్యానికి ఒక పరీక్షగా పరిణమించింది. జనసంఖ్య పెరిగి వంతవేగంగా రోడ్ల విస్తరణ కాకపోవటం, అధునిక విజ్ఞాన ఫలితంగా శరవేగంగా నడిచే యంత్ర వాహనాల సంఖ్య పెరగటం రోడ్ల మీద రద్దీకి మరింత కారణమైనాయి.

రైలు వంతెన

ఆస్పిచోట్ల పట్టణంలోనిరెండుభాగాలనుకలిపేందుకు ఒక్కటే మార్గం. కాలవ మీద వేసిన రైలు వంతెన క్రిందుగా పట్టణ ట్రాఫిక్ అంతా నడవాలి. వంతెన క్రింద వెడల్పు 24 అడుగులు మాత్రమే. ఒక సారంతో బారువడి ఓవరుబ్రిడ్జ్ సాలు ఫ్లుక్కుయింది యిక్కడి ట్రాఫిక్. పట్టణ మధ్యలో రైలు మార్గ నిర్మాణానికి అవ్వడ లేదు. తరువాత రైలు సిగ్నల్స్ మీద అవసరమైన చోట్ల అండర్ పాస్ బ్రిడ్జిలు నిర్మాణం చేయటానికి పురపాలక సంఘం అంగీకరించింది. ఈ ప్రకారం జరిగినట్లయితే అంటరద్దీ ఉండేదికాదు. చివరకు సిమెంటు కంపెనీ వద్ద ఒక బ్రిడ్జి నిర్మించటానికి రైల్వే అధికారులు అంగీకరించారు. అది జరిగి ఇంద్రకీలాద్రి సొరంగం రోడ్డు నిర్మాణ మయినప్పుడు కొంత వరకు సాఫీగా రాకపోకలు నడవటానికి వీలుంటుంది.

అయితే యీ రైలు వంతెన క్రింది భాగాన్ని యిప్పుడు వెడల్పు చేసి రాకపోకలకు మరో రెండు మార్గాలు ఏర్పరుస్తున్నారు. పని పూర్తి అయింది. కాని యీ మార్గాలు అమలులోకి వచ్చినంత మాత్రాన పరిస్థితి అంతా చక్కదిద్దుతుందని అనుకోవటం పొరపాటు. ఇక్కడి రద్దీ అంతా ప్రధానం విగ్రహం మీదుగున్న అర్చిల బ్రిడ్జి మీదికి తరలి పోతుంది. ఆ బ్రిడ్జికి రెండు వైపులా మరో రెండు బ్రిడ్జిలు నిర్మాణ మయితే తప్ప యీ రద్దీ తగ్గదు. 'సబ్వేస్ ప్లాను' నిర్మాతలు దీనిని గ్రహించి తమ నివేదికలో పొందుపర్చారు.

కాళేశ్వరరావు మార్కెట్టు

కాళేశ్వరరావు మార్కెటు ముందురోడ్డు ఒక లారీ 'డాం'గా తయారయింది. గుంటూరు—హైదరాబాదు నగరాలకు వచ్చే పోయే వాహనాలన్నీ యీ రోడ్డు మీదుగా నడవాల్సిందే. పరుకులు దింపుకోటం, ఎత్తుకోటం, బాడుగలకు అవుకోటం మూలాన యిరవైనాలుగు గంటలు యిక్కడ లారీలు నిలిచే ఉంటాయి. అందువేత రాకపోకలు దుస్సాధ్యం. నడవటమే కష్టసాధ్యం. ఈ రోడ్డును వెడల్పు చేయాలని, యీ రోడ్డుకు ముందుగా కాలవ వంతెనున్న బోటు రేవును అక్కడి నుంచి తరలించటానికి, యిదివరలో ఆలోచనలు జరిగాయి. కాని ఎందుకో ఫలించలేదు. ప్రస్తుత మున్న 'బోటురేవు రోడ్డునే' లారీల రాకపోకలకు ఉపయోగించుకోవాలని నిశ్చయించ బడింది. కాని అది కూడ యింతవరకు జరగటంలేదు.

1 వ టౌన్

లౌటు ప్లానింగుశాఖ పుట్టకముందే పుట్టింది యీ ప్రాంతం. ఒక పద్ధతిలో నిర్మాణం కాలేదు. 'కర్తలేని' క్రియా స్వరూపం యీ ప్రాంతం. 'కర్మ' అనుభవిస్తూన్నాం. పెద్ద వాహనాల సంగతి అటుంచి సైకిళ్ళు, రిక్షాలు, లాగు డుబండ్ల ఢాటికే తట్టుకోలేకుండా ఉన్నాం. నడవటానికే సందు ఎండదు. కుదరదుగదేని అక్కడే నిలిచింది. వ్యాపార బాహుళ్యం కూడ అక్కడే. దున్న పట్టణాలలు బాగు చేయటం సాధ్యం కాకపోవచ్చు. అందువల్ల ఆ ప్రాంత ప్రజాభివృద్ధి యితర ప్రాంతాలకు తరలించటం మార్గంగా నిస్తున్నారు. సినిమాలు కంపెనీ దగ్గరకు వోవర్ బ్రిడ్జి ఏర్పడి బస్సురోడ్డు నిర్మాణం పూర్తి అయితే విద్యాధరపురం నుండి కొత్తపేట మీదుగా సత్యనారాయణపురానికి రాజమార్గం ఏర్పడినప్పుడు యిక్కడి రద్దీ తగ్గి యితర ప్రాంతాలకు చెదరి పోవచ్చు. అంతేకాక సూతన 'వర్క్ మార్కెటు భవనం' పూర్తి అయితే పట్టణం వ్యాపారం యిక్కడి నుండి తరలి పోయేట్టే యితర ముఖ్య వ్యాపారం కూడ యిక్కడి నుండి కొంత తరలిపోతే రద్దీ తగ్గుతుంది.

2 వ టౌన్

ఈ ప్రాంతం అంతా మూడు కాలువల మధ్య భాగంలో విస్తరించినా 'అరం దేయి దూరి' ఫలాన కొంత పద్ధతి ప్రకారం అభివృద్ధి అయింది. అయినా అనుకోనంతగా యీ ప్రాంతం పెరగటంలో రాకపోకలు అగమ్యంగా ఏర్పడినవి. రోడ్లు విశాలంగా నిర్మాణం కాలేదు. రోడ్లకు అనుకొనే పెద్ద భవన నిర్మాణాలు ఒరిగాయి. చాలా చోట్ల పరిపాటులు లేవు. దున్నుకొనే ఉపయోగిస్తుటంలేదు. కొనుక్కో పోయి గుంట పెట్టుటంతో అసౌకర్యంగా ఉన్నవి కొట్టు, దుకాణాలు, సైకిళ్లతో నిండిపోయి నడవటానికి చోటు లేకుండా ఉన్నవి కొట్టు. ఏలూరు

(మిగిలిన 3 వ పేజీలో)



ప్రమాదానికి గురి అయ్యేలాగా నడుస్తున్న లారీలు

ఏజంట్లు కావలయును

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, చిత్ర వారపత్రిక బాగుగాన వారి చుంత బాధ్యతపై పి.కలుపుకొనుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు:		జిల్లా :
పెనుబల్లి	—	ఖమ్మంజిల్లా
అలేరు	—	వరంగల్లు

మేనేజరు, ఆంధ్రపత్రిక

మరణము

వంకదారు పిల్లలరావు (క్లాత్ బిజినస్) 25—10—65 సోమవారం తెల్లవారిజామున 4.30గం. సమయంలో వారు. భవనీపురం, శివనిల్లి వెంకటనారాయణగారి నివాసగృహంలో పెద్దకర్మ 4.11.65. జరుపబడును. వి. బలరామ్, నిర్వహణ.

EDUCATIONAL

"Revenue Test Part I & Criminal Judicial Tests (Andhra Pradesh Questions / Answers for All Parts Available. Apply Account Test Institute-Madras-8.

కవి గానము

110 వేలు; 50 వెయ్యేండ్లు రోజూ మనం ఉత్తమ్మంచేస్తాయ్యగానుభర్ల్ గ్రంథర్ల్ ఏలూరు సభర్ల్ సీపు: ట్రస్టీర్లు 22 పై రామచంద్రరావు, బ్రాంచి 1/15, గుంటూరు.

చంద్రమౌళిపల్లి గ్రామ పంచాయతీ

కొండురు నోటీసు

"మా గ్రామములోని పనులు చేయించుటకు నీలు వేయబడిన టెండర్లు కొరకు 12—10—65 నుండి 8—11—65 సా. 4గం.వరకు పాడిగించబడినది." వివరములకు పంచాయితీ కార్యాలయములో తెలుసుకొనవచ్చును.

రాపంశెట్టి నాగరాజు, సర్పంచ్.

విజ్ఞప్తి

ఆర్యులారా !

మిక్కిలి అధిక సంఖ్యాకులచే నన్ను సర్ త్యాగరాయ విద్యాసంస్థల ధర్మకర్త్రృత్వ సంఘ సభ్యునిగా ఎన్నుకొనినందులకు పై సంస్థల పూర్వ విద్యార్థులైన మీ తెల్లరికిని నా కృతజ్ఞతను తెల్పుచున్నాను. శ్రీ కాళహస్తి.

(ఉరఫ్) వెంగల్వరాయుం.

12, ఆర్మగ మొదటి వీధి, మద్రాస్—21.

భారత ప్రభుత్వము

అండమాన్ అటవీశాఖ

సవరణ నోటీసు

తేది 10—11—1965న జరుపదలచిన కలప వేలములు 13—11—1965 తేదికి వాయిదావేయబడినవి. వేలము జరుగు స్థలము, కాలములయందు మాత్రమే మార్పులు లేవు.

జె. కె మెహతా,

ఫోన్ : 23795 అసిస్టెంటు కన్‌సర్వేటర్ తంతి :Gurjan అవ్ ఫారెస్ట్స్, అండమాన్ మద్రాస్—9 గవర్నమెంటుటింబరుడిపో

దక్షిణ భారత హిందీ ప్రచారసభ

"మధ్యమ" పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, నవంబర్ 3 : 1965 ఆగస్టులో దక్షిణభారత హిందీ ప్రచార సభ వారు నిర్వహించిన "మధ్యమ" పరీక్షలో ఈ క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు

ఫస్ట్ క్లాస్

6939 75 84 88 7004 05 77 163 65 68 82 85 207 39 45 75 84 305 06 73 98 413 14 15 75 86 502 43 62 72 76 630 92 795 823 44 46 54 70 73 74 80 84 924 25 54 69 8039 51 60 75 100 01 214 17 19 49 90 441 52 60 554 76 618 33 34 92 716 26 34 35 39 93 802 26 63 903 27 30 59 9025 30 49 106 32 62 80 83 84 86 93 నుంచి 98 210 67 70 81 352 67 74 86 92 451 54 56 77 81 505 72 613 16 27 45 57 69 73 90 96 706 18 22 40 94 876 81 85 944 53 85 10101 07 11 50 85 239 41 57 60 76 99 366 75 77 78 85 86 96 400 02 20 30 41 42 43 45 46 524 651 52 55 705 06 51 71 78 801 960 85 93 11001 31 35 99 113 14 33 79 95 248 52 57 90 302 412 39 49 81 97 507 12 17 688 93 712 23 33 34 36 37 39 40 41 44 50 58 63 78 86 895 926 30 34 50 53 88 90 93 నుంచి 97 12009 42 76 93 101 16 47 292 326 34 38 46 423 79 94 502 13 27 35 38 54 62 84 89 94 95 638 712 32 72 85 89 91 93 96 98 966 86 88 నుంచి 92 96 13013 17 18 28 36 216 532 647 55 93 746 52 57 821 30 14045 75 76 మరియు 126.

సెకండ్ క్లాస్

6864 66 70 71 76 80 82 83 84 87 నుంచి 90 94 95 97 99 6901 02 03 05 06 10 11 13 15 16 17 22 నుంచి 31 37 40 నుంచి 47 49 58 59 62 64 67 70 71 76 77 79 82 83 85 87 89 90 93 95 97 99 7001 02 03 06 08 16 నుంచి 23 25 27 29 31 35 37 38 42 నుంచి 46 48 50 నుంచి 53 55 56 58 61 64 66 67 68 70 71 72 74 75 78 నుంచి 83 88 89 93 95 97 7100 03 04 05 08 09 10 12 15 16 18 32 33 37 38 42 43 44 49 50 51 54 55 60 62 64 67 69 70 73 74 76 77 79 80 83 84 90 92 నుంచి 98 7201 02 03 05 06 08 నుంచి 19 22 24 29 32 34 36 37 38 40 నుంచి 43 46 48 నుంచి 51 58 63 64 67 నుంచి 72 74 76 77 78 80 82 85 86 88 89 90 92 93 95 96 97 99.

7300 01 02 07 08 09 28 29 31 33 నుంచి 40 43 45 49 51 నుంచి 54 57 60 62 63 65 67 69 71 75 76 77 79 నుంచి 82 84 87 88 89 91 92 93 97 7400 నుంచి 05 07 10 18 నుంచి 23 26 30 నుంచి 34 36 38 39 42 43 44 46 48 55 56 58 60 61 63 66 నుంచి 70 72 77 79 81 84 85 88 90 నుంచి 93 96 97 98 7501 03 09 13 14 17 19 21 నుంచి 24 26 27 28 30 31 33 34 35 37 నుంచి 42 44 నుంచి 48 50 నుంచి 61 63 65 నుంచి 68 71 73 75 78 80 82 84 88 నుంచి 94 96 97 99 7600 నుంచి 04 06 07 08 10 12 13 16 నుంచి 25 27 29 31 నుంచి 34 38 39 41 42 48 50 51 52 57 59 60 62 నుంచి 67 69 71 72 78 83 89 90 91 95 96 7703 05 07 నుంచి 11 13 18 నుంచి 22 24 26 27 29 32 34 35 39 40 41 43 45 నుంచి 48 52 53 54 57 నుంచి 63 65 68 69 70 73 75 77 79 80 81 83 85 89 నుంచి 92 98 7800 02 04 06 09 నుంచి 12 14 15 16 19 22 24 26 28 29 30 35 నుంచి 42 45 50 నుంచి 53 58 63 66 68 69 71 76 77 79 81 83 86 87 88 90 92 94 96 98 99 7900 01 02 07 10 11 13 18 27 33 38 40 43 45 46 49 50 53 55 నుంచి 58 64 65 70 71 74 77 82 83 84 86 నుంచి 89 92 93 95 97 8003 06 11 నుంచి 14 16 నుంచి 19 24 26 28 29 33 నుంచి 38 42 44 48 52 53 55 56 57 61 63 65 67 69 70 73 74 76 77 80 నుంచి 83 86 87 88 94 98 8108 13 16 18 19 25 30 31 33 34 36 37 38 47 48 54 55 56 58 62 65 66 70 74 76 77 79 80 85 86 97 8203 05 07 08 11 12 13 18 22 నుంచి 25 28 31 39 40 41 44 52 55 57 60 66 67 68 70 71 74 75 82 84 87 88 89 95 8302 04 13 14 17 21 నుంచి 25 30 36 37 42 44 46 49 51 53 54 55 57 60 62 64 67 71 76 79 81 86 87 88 90 92 96 నుంచి 99 8403 నుంచి 07 13 15 17 20 22 23 25 26 27 29 31 33 నుంచి 40 42 43 45 48 నుంచి 51 53 నుంచి 59 62 65 నుంచి 71 73 74 81 82 84 85 86 88 నుంచి 91 93 94 96 నుంచి 99 8501 03 04 05 07 నుంచి 11 17 18 23 24 25 27 29 30 60 63 66 నుంచి 69 72 74 75 77 79 82 83 85 86 88 93 95 96 8600 03 09 10 12 14 15 16 20 22 25 26 31 32 35 36 38 39 43 52 53 54 61 64 65 66 77 79 81 93 8700 నుంచి 05 07 10 14 15 19 23 27 29 33 36 38 41 నుంచి 50 54 నుంచి 63 65 67 68 69 71 72 73 76 80 నుంచి 84 86 88 90 91 92 94 95 98 8803 నుంచి 08 16 20 21 23 25 34 36 39 నుంచి 42 46 53 54 55 64 66 72 78 83 నుంచి 86 89 91 94 96 97 98 8902 04 05 06 08 09 11 15 నుంచి 18 20 21 22 25 26 28 29 31 32 33 38 నుంచి 41 43 44 46 48 నుంచి 51 53 54 56 65 67 68 69 71 72 73 75 76 80 82 83 84 87 88 89 92 93 94 97 98 నుంచి 98 7201 02 03 05 06 08 నుంచి 19 22 24 29 32 34 36 37 38 40 నుంచి 43 46 48 నుంచి 51 58 63 64 67 నుంచి 72 74 76 77 78 80 82 85 86 88 89 90 92 93 95 96 97 99.

9102 03 04 08 10 12 14 నుంచి 17 20 23 నుంచి 28 30 33 34 36 38 39 44 46 49 51 నుంచి 54 56 57 58 60 61 63 64 65 67 నుంచి 70 74 77 79 81 82 91 92 99.

9200 నుంచి 04 13 14 15 17 18 20 22 25 26 27 29 30 32 నుంచి 35 37 50 నుంచి 55 58 65 66 71 72 74 78 80 82 86 88 89 90 93 94 95 97 98.

9300 02 04 05 08 నుంచి 11 16 20 నుంచి 24 26 27 29 నుంచి 33 36 37 38 41 నుంచి 45 48 నుంచి 51 59 60 64 66 70 71 72 75 నుంచి 78 80 82 83 85 87 89 91 96 నుంచి 99.

9400 నుంచి 03 05 06 09 10 11 13 నుంచి 18 20 24 25 27 నుండి 35 37 40 నుంచి 46 48 50 53 55 57 నుంచి 61 63 65 69 71 72 74 75 76 78 79 80 82 83 84 87 88 91 92 94 96 97 98.

9500 01 02 04 07 నుంచి 15 17 18 20 24 25 29 30 31 33 34 39 40 42 43 47 50 51 54 57 59 63 64 65 71 76 77 80 82 83 85 89 90 92 96 97.

9600 02 04 06 11 17 18 21 22 24 26 29 31 32 35 38 నుంచి 41 43 44 48 49 50 55 59 62 64 నుంచి 67 74 76 82 86 91 92 94 98 99.

9700 01 03 07 నుంచి 12 15 16 17 21 24 25 27 30 32 33 41 నుంచి 44 46 48 50 51 52 56 58 63 66 నుంచి 69 72 74 76 77 79 80 82 84 85 87 90 91 92 95.

9801 02 03 05 06 09 నుంచి 12 16 నుంచి 26 28 నుంచి 31 34 నుంచి 41 44 45 46 48 49 50 52 53 56 65 68 70 నుంచి 75 77 80 82 83 86 87 89 నుంచి 93 95 96 97.

9900 02 05 06 07 12 13 14 19 నుంచి 30 32 33 35 39 40 42 43 45 నుంచి 49 51 52 54 59 60 61 63 68 69 71 75 77 83 86 నుంచి 93 95 నుంచి 99.

10000 01 02 09 10 11 14 15 16 21 22 27 29 31 నుంచి 35 37 నుంచి 42 45 46 47 51 52 54 55 56 58 59 60 64 66 69 70 71 73 నుంచి 76 78 79 81 నుంచి 85 87 నుంచి 90 93 94 95 97 99.

10100 02 03 05 06 08 10 12 16 19 20 21 24 25 26 28 30 32 నుంచి 35 37 40 41 42 46 51 56 57 61 63 65 66 67 71 72 74 నుంచి 79 84 86 88 89 91 నుంచి 94 97 98 99.

10205 06 07 09 10 16 నుంచి 19 27 32 33 36 42 44 45 52 56 58 59 61 64 నుంచి 67 71 72 73 75 82 85 87 90 91 92 94 96.

10302 03 07 10 11 13 14 28 నుంచి 32 40 44 47 48 49 51 నుంచి 55 57 నుంచి 61 63 64 65 67 నుంచి 74 79 81 నుంచి 84 87 88 89 91 93 95 97.

10403 05 06 09 14 15 17 18 19 21 నుంచి 26 28 29 31 33 34 36 38 39 44 47 50 51 52 55 56 57 60 62 నుంచి 70 76 79 82 నుంచి 85 88 91 93 94 95 98.

10501 05 07 08 11 14 నుంచి 17 19 నుంచి 22 25 నుంచి 28 30 33 35 36 37 40 41 43 నుంచి 46 48 నుంచి 53 55 57 60 61 62 65 66 74 75 80 82 83 84 86 89 91 94 95 96 98.

10601 04 06 07 08 10 11 13 14 15 18 19 25 27 28 29 31 33 35 38 42 48 49 50 53 54 57 58 60 నుంచి 65 68 69 70 72 నుంచి 75 78 79 80 84 87 94 95 98 99.

10702 03 04 13 17 నుంచి 21 30 32 37 39 42 45 46 48 49 50 53 55 57 58 60 61 62 65 66 69 72 73 75 76 81 నుంచి 91 94 నుంచి 98.

10800 06 14 19 21 22 24 25 27 30 31 33 34 37 38 39 41 నుంచి 45 48 50 51 58 67 69 70 71 78 79 80 82 87 90 95 96 97.

10901 02 05 06 07 09 14 18 19 21 25 26 39 40 44 నుంచి 47 49 50 51 54 59 61 63 67 68 70 72 73 75 నుంచి 78 81 86 నుంచి 89 95 నుంచి 99.

11004 05 06 14 15 16 19 20 21 23 25 27 నుంచి 30 32 33 34 36 నుంచి 42 46 48 52 53 54 56 57 58 61 68 80 84 88 89 90 93 94 95 97 98.

11100 01 02 08 నుంచి 11 16 18 20 21 22 24 26 29 నుంచి 32 34 35 37 నుంచి 43 45 నుంచి 48 50 51 54 56 61 64 68 72 74 75 77 83 85 నుంచి 90 92 96 99.

11203 05 07 నుంచి 11 15 17 18 19 22 25 నుంచి 28 30 34 36 37 38 46 47 49 54 55 56 58 61 62 63 65 68 నుంచి 71 79 80 84 87 88 92 96 99.

11301 06 10 11 13 నుంచి 18 20 23 27 30 31 35 36 37 40 41 45 నుంచి 49 53 56 58 నుంచి 61 64 72 74 75 78 83 84 87 89 93 94 97 99.

11405 08 11 15 18 19 20 29 30 32 33 40 41 43 నుంచి 46 51 52 55 56 59 65 72 73 76 77 78 83 85 నుంచి 93 98 99.

11500 నుంచి 06 08 నుంచి 11 13 14 16 21 23 నుంచి 30 32 33 34 36 నుంచి 49 51 55 59 60 61 63 66 67 70 నుంచి 73 75 76 77 80 84 97.

11602 03 06 08 09 12 14 నుంచి 20 22 23 24 26 28 31 నుంచి 35 38 39 40 42 46 నుంచి 53 57 58 59 61 62 63 67 70 72 77 79 83 85 86 91 92 94 నుంచి 97.

11703 నుంచి 08 10 11 13 నుంచి 22 27 28 30 31 32 35 38 42 43 49 51 54 55

(మిగిలిన 3 వ పేజీలో)

• సవాల్‌ను ఎదుర్కొనండి •

ప్రదర్శనము

పాకిస్థాన్ యొక్క నమ్మక ద్రోహమును, దురాక్రమణను, దానిని మనసైనికదళములు ధైర్యసాహసములతో ఎదుర్కొని, దురాక్రమణదారులను పారద్రోలిన విధమును తెలుపు కథ

రాజాజీ హాల్ : మౌంట్ రోడ్

నవి దినములందు రోజూ మధ్యాహ్నం 2 నుండి రాత్రి 8 గంటల వరకు మరియు ఆదివారములు, ఇతర శలవుదినములలో మధ్యాహ్నం 12 నుండి రాత్రి 8 గంటలవరకు

ప్రవేశము ఉచితము

ప్రధాన కార్యకర్తలు :

డైరెక్టరేట్ ఆఫ్ అడ్వర్టైజింగ్ అండ్ విజువల్ పబ్లిసిటీ, మినిస్ట్రీ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ మరియు బ్రాడ్‌కాస్టింగ్ వారు, డైరెక్టరేట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్, గవర్నమెంట్ ఆఫ్ మద్రాసువారితో కలసి యేర్పాటు చేసియున్నారు.

DA-65/385

దక్షిణ రైల్వే-గుంతకల్లు డివిజన్

టెండరు నోటీసు నెం. 105

ఈ క్రింద తెలుపబడిన పనులకుగాను వేర్వేరుగా సీలుచేయబడిన టెండర్లు డివిజనల్ సూపరింటెండెంటు/పర్మనెంటువారి, దక్షిణరైల్వే, గుంతకల్‌వారిచే 16—11—65 తేదీ సా. 3—00 గంటలవరకు కోరబడుచున్నవి.

క్ర సం.	పనిపేరు	పనియొక్క సుమారు విలువ	ధరావతు సొమ్ము	టెండరు ఫారము ఖరీదు
		రు.	రు.	రు.
1.	గుంతకల్లు—1వ టైపు (డాబాటైపు) పిబ్బంది నివాసగృహములు 4 యూనిట్లు నిర్మించుట.	12,200/—	305/—	10/—

టెండరు ఫారములయొక్క ఖరీదును డివిజనల్ పేమాస్టర్, దక్షిణ రైల్వే, గుంతకల్ వారికి చెల్లించుటకు ఆఖరు తేదీ, కాలము	15—11—65 తేది ఉ. 11 గంటలు
డివిజనల్ సూపరింటెండెంటు/పర్మనెంటువారి, దక్షిణరైల్వే, గుంతకల్‌వారిచే టెండరు ఫారములు జారీచేయబడు ఆఖరు తేదీ, కాలము	15—11—65 తేది మ. 12 గంటలు
ధరావతు సొమ్మును డివిజనల్ పేమాస్టర్, దక్షిణరైల్వే, గుంతకల్ వారివద్ద దాఖలుచేయుటకు ఆఖరుతేదీ మరియు కాలము	15—11—65 తేది మ. 3—0 గంటలు
టెండర్లు తెరవబడు తేదీ :	16—11—1965 తేది సా. 3—30 గంటలు

ఇతర వివరములు మరియు టెండరు ఫారము (యిచ్చుటకు సిద్ధముగా) లను టెండరు ఫారముయొక్క ఖరీదును (తిరుగబడని రాసిది) డివిజనల్ పే మాస్టర్, దక్షిణరైల్వే, గుంతకల్ వారికి గాని లేక దక్షిణ రైల్వేలోని ఏ స్టేషన్‌మాస్టర్‌కైనగాని చెల్లించి పొందిన రశీదును డివిజనల్ సూపరింటెండెంట్ (పర్మ్), దక్షిణ రైల్వే, గుంతకల్ వారివద్ద దాఖలుచేసి పొందవచ్చును.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ శాఖ

చిల్ టెండరు నోటీసు మరల పాడిగింపబడినది

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు టెండర్లు తీసికొనే తేది 16—11—65 సాయంకాలము 4 గంటలవరకు పొడిగింపబడినది.

టెండరు ఫారములు తే 15—11—65 ది వరకు ఆఫీసు పనిచేయు దినములలో ప్రతి దినము ఉదయము 11—00 గం. మొదలు సాయంకాలము 5 గంటలవరకు అమ్మబడును.

టెండరు ఫారములకొరకు దరఖాస్తులు తేది 14—11—65 వరకు తీసికొనబడును.

టెండర్లు శ్రీ విశాఖపట్నం, పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయములో తేది 16—11—65 సాయంకాలము 5 గంటలకు వచ్చిన టెండర్లు తెరువబడును.

మిగిలిన షరతులు మొదట ప్రకటించిన టెండరు నోటీసులలో నున్నవాటికి ఎట్టి మార్పులున్ను లేవు అనియుండబడును.

సం.	పనియొక్క పేరు	మొదట ప్రకటించిన మరియు పొడిగింపబడిన టెండరు నోటీసు
1.	విశాఖపట్నంజిల్లా, చోడవరం తాలూకాలోని గొట్టివాడపల్లి మరియు గొర్లువరుపల్లి పెద్దేరులకు అడ్డముగా రాళ్ళపట్టుకాల్వ మొగవద్ద అడ్డకట్టలు కట్టుట మరియు కాలువలు కట్టుట (అయిదు గ్రూపులు)	1) 3528 GI 5—7—65 2) 4042 GI 3—9—65 3) 945 M 17—9—65 4) 4392 GI 8—10—65
2.	విశాఖపట్నంజిల్లా అనకాపల్లి తాలూకాలోని రంగబోలువద్దకు అడ్డముగా రిబర్వాయరు నిర్మించుట.	1) 601 M 18—8—65 2) 943 M 17—9—65 3) 4392 GI 8—10—65

(సం) జి సుబ్బారావు,

సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. వాల్టేరు సర్కిలు, విశాఖపట్నం— 2.



ఢిల్లీ పౌరసంఘంవారు న్యూఢిల్లీలో ఏర్పాటుచేసిన సర్దార్ పటేల్ జయంత్యుత్సవాలకు అధ్యక్షత వహించిన రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ సర్దార్ పటేల్ చిత్రాన్ని పుష్పమాలలతో అలంకరించారు.

కూరగాయలు, కోళ్లపెంపకానికి విస్తృత ఆర్థిక సహాయం

—రాష్ట్రాలకు కేంద్రం హామీ

బొంబాయి, నవంబరు 3:

కూరగాయలు, పండ్లు ఉత్పత్తి పెంపుదలకు చేపలు, కోళ్ళ పెంపకం అభివృద్ధికి రాష్ట్రాలకు "అపరిమితంగా" ఆర్థిక సహాయం అందజేయాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించిందని కేంద్ర సమాజాభివృద్ధి సహకార శాఖామంత్రి శ్రీ ఎస్. కె. డి నేడిక్కడి వెల్లడించారు.

శ్రీ డే ఇక్కడ రాష్ట్రాల సహకార మంత్రులు పాల్గొన్న సహకార సమావేశంలో ప్రసంగిస్తూ సమాజంలో బీద వర్గాలన్నింటిని కూడగట్టే సహకార సంస్థలద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు.

దేశం స్వయం పోషకత్వం సాధించాలంటే ముందు సహకార సంఘాలు స్వయం పోషకమైనవి కావాలని ఆయన అన్నారు,

ఈ ఏడాది వర్షాభావం వల్ల నిర్విడిన లక్షలాది టన్నుల ధాన్యాల కొరతను తీర్చేందుకై మూడు నుంచి ఆరు నెలల కాలంలో పండే రకాల ఉత్పత్తి పెట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన కోరారు.

ప్రతి సోమవారం ఒక పూట భోజనం మానివేయవలసిందిగా జాతికి ప్రధాని చేసిన విజ్ఞప్తి అయిన ప్రస్తావిస్తూ ఈ విజ్ఞప్తిలో ఎక్కువ ధాన్యాలు పొదుపు చేయడం కంటె ఎక్కువ గాలమైన అర్థం కలదని, ప్రధానమంత్రి విజ్ఞప్తిని నిజాయితీగా పాటించేటట్లు రాష్ట్రప్రభుత్వాలు సమాజాభివృద్ధి సహకార శాఖా మంత్రి ఆయన తెలియ వ్రాశానని చెప్పారు.

పరీక్షా ఫలితాలు

(2 వ పేజి తరువాయి)

56 59 62 65 67 నుంచి 72 74 75 77 79 నుంచి 82 84 85 88 92 నుంచి 96 98 99.

11802 04 05 06 09 నుంచి 13 15 నుంచి 21 23 26 నుంచి 31 33 నుంచి 36 40 42 43 49 50 52 నుంచి 57 61 63 64 67 69 70 72 81 83 నుంచి 89 91 92 93 96 98.

11900 06 07 12 14 19 22 24 27 28 31 32 38 నుంచి 44 48 49 52 55 57 నుంచి 60 62 68 71 72 74 నుంచి 81 83 84 85 89.

12000 03 04 08 11 12 14 16 18 నుంచి 22 24 25 27 30 33 49 62 66 69 71 72 73 84 85 87 88 91 95 97 98.

12102 04 నుంచి 07 10 13 15 20 21 23 25 27 28 30 31 33 42 45 48 58 63 65 66 67 70 71 72 75 76 78 81 83 87 89 90 92 93 94 96 97 98.

12203 05 06 07 10 13 14 17 35 38 40 41 42 45 48 49 50 56 61 63 65 66 68 నుంచి 77 79 80 87 89 91 95 97.

12301 04 నుంచి 07 09 13 16 18 19 20 22 24 25 28 30 33 36 37 40 41 42 45 48 51 53 నుంచి 59 61 62 65 67 68 70 72 73 76 77 81 85 86 89 91 93 96 98.

12400 01 06 08 09 12 17 20 21 24 25 27 28 36 37 38 40 నుంచి 47 49 50 52 నుంచి 58 65 68 నుంచి 72 74 82 83 86 87 88 90 95 నుంచి 99.

12501 03 నుంచి 07 10 11 12 14 16 నుంచి 19 21 22 23 28 29 31 32 34 36 37 41 42 45 47 48 49 52 53 56 నుంచి 61 63 72 78 80 83 90 91 96.

12600 01 03 06 08 10 12 13 16 17 18 20 23 25 26 27 30 నుంచి 33 37 39 నుంచి 43 45 50 51 54 నుంచి 57 60 65 68 69 71 73 74 76 78 80 81 83 87 88 89 92 94.

12703 05 07 08 17 33 38 40 41 43 46 నుంచి 51 53 56 58 నుంచి 62 64 66 67 68 73 నుంచి 84 86 87 88 90 92 94 95 97 99.

12800 03 05 09 నుంచి 17 20 నుంచి 26 29 31 33 35 36 38 40 45 64.

12923 24 25 43 45 46 48 50 52 53 54 56 58 నుంచి 65 67 నుంచి 70 72 73 84 87 94 95 98 99.

13001 03 04 05 08 10 15 20 22 23 25 29 నుంచి 33 35 38 40 53 62 64 68 81 82 85 87 89 90 92 93 94 96.

13105 10 11 17 18 19 23 24 25 32 నుంచి 36 38 39 40 42 43 46 47 48 53 56 నుంచి 63 68 69 71 నుంచి 74 76 77 79 87 నుంచి 90 92 95 97 98 99.

13200 నుంచి 03 07 09 12 15 18 29 30 35 37 41 43 47 48 49 51 52 55 56 62 70 71 72 75 81 82 84 92 నుంచి 95 99.

13300 01 03 04 09 13 నుంచి 16 18 20 21 23 25 నుంచి 33 37 40 42 44 47 నుంచి 52 67 69 71 72 78 79.

13400 26 29 34 35 37 40 42 46 51 55 56 64 66 69 71 నుంచి 74 82 86 87 91 93.

13501 03 నుంచి 09 14 15 18 19 20 23 24 27 29 30 31 33 నుంచి 36 46 నుంచి 49 51 52 53 56 57 60 61 71.

13601 11 12 13 15 16 20 22 29 నుంచి 33 36 38 40 48 52 53 54 60 63 68 69 70 72 73 78 నుంచి 83 87 88 90 92 98.

13702 04 05 07 10 నుంచి 13 18 21 22 23 26 29 30 32 33 35 36 38 41 42 45 47 51 60 61 62 65 66 70 71 76 86 87 88 90 91 92.

13801 06 07 08 11 16 22 23 25 29 31 నుంచి 34 43 47 48 58 నుంచి 62 64 68 72 76 78 81 85 87 88 90 91 92 95 99.

13900 01 04 05 06 10 11 13 నుంచి 16 18 20 21 22 26 28 29 31 33 నుంచి 39 42 44 45 46 49 నుంచి 52 54 నుంచి 64 66 68 69 71 73 80 83 90 92 94 96.

14011 23 24 25 27 30 31 32 35 37 39 40 41 48 51 52 54 58 63 64 77 78 90 91.

14104 06 నుంచి 09 11 నుంచి 15 17 19 21 23 24 27 29 33 46 49 54 61 నుంచి 66 69 74 86 89 90 99.

14202 07 12 13 15 17 18 22 25 26 28 30 నుంచి 31.

రష్యాచే బృహత్తర రోదసీనౌకప్రయోగం

మాస్కో, నవంబర్ 2— 12 టన్నులకు పైగా బరువుకల బృహత్తర రోదసీ నౌక "ప్రోటాన్"— 2 నేడు రష్యాచే విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలోకి ప్రయోగించింది.

ఇటవరకు ప్రయోగించిన రోదసీ నౌకలన్నిటికన్నా ఇది బరువైనది.

—:o:—

మొహినుద్దీన్‌కు సుప్రీంకోర్టు అప్పీల్‌కు అనుమతి నిరాకరణ

హైద్రాబాద్, నవంబర్ 2 : పౌర విమాన శాఖ ఉపమంత్రి శ్రీ అహ్మద్ మొహినుద్దీన్, తన పార్లమెంటు ఎన్నికపై ఎన్నికల ట్రిబ్యునల్ తీర్పు మీద సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకోవడానికి ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి నేడు అనుమతి నిరాకరించింది.

న్యాయమూర్తులు బాపిరెడ్డి, అనంత నారాయణన్‌లు యీ డివిజన్ బెంచిలో ఉన్నారు. ఈ డివిజన్ ఉత్తర్వులను "నిలుపు చేయ"మని పెట్టుకున్న పిటిషన్‌ను కూడా వారు త్రోసిపుచ్చారు. అప్పీలుకు ప్రత్యేక అనుమతి యివ్వగల కారణాలేమీ లేవని వారు అన్నారు.

భారత్ - పాక్ సంఘర్షణ సహా వివిధ సమస్యలపై

విరామ తీర్మానాలకు అనుమతి నిరాకరణ

సభాపతి ఆదేశం: శుక్రవారంనాడు లోక్‌సభలో ప్రధాన మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 3:

భారత పాకిస్తాన్ సంఘర్షణ, ప్రధానమంత్రికి అమెరికా అధ్యక్షుని ఆహ్వానం, వివిధ రాష్ట్రాలలో అనావృష్టి పరిస్థితి మున్నగు విషయాలపై ప్రతిపక్ష సభ్యులు నేడు లోక్‌సభలో ప్రతిపాదించిన అనేక విరామ తీర్మానాలను సభాపతి శ్రీ హనుమంతయ్య త్రోసిపుచ్చారు.

ఈ సమస్యలను వెంటనే పరిశీలించకపోతే, దేశానికి నష్టం వాటిల్లదని సభాపతి తమ తీర్పులో చెప్పారు. ఈ విషయాలను మరో రూపంలో సభ చర్చించవచ్చునన్నారు.

ఈ నెల 5 న లేదీన తాము సభలో ప్రకటన చేయనున్నట్లు ప్రధాన మంత్రి వెల్లడించారు.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సహాయాన్ని కొనసాగిస్తున్నందునను, భారత్‌లో కాశ్మీర్ వీలీనంపై అమెరికా అనిశ్చిత విధానం వల్లను అమెరికాకు రావలసిందని జాన్సన్ పంపిన ఆహ్వానాన్ని ప్రధానమంత్రి ఆమోదించడంపై చర్చ జరపాలని శ్రీ హెచ్. ఎన్. ముఖర్జీ ముప్పగు కమ్యూనిస్ట్ వర్గ సభ్యులు కోరారు.

ప్రధాన మంత్రి ఆమోదాన్ని గురించి వార్తా పత్రికలలో విభిన్నవార్తలు వచ్చాయనీ, ప్రధాన మంత్రే 'అవును' 'కాదు' అని ఒకే దఫా చెప్పినట్లు కనపడుతున్నదనీ శ్రీ ముఖర్జీ అన్నారు. అమెరికా ఆహ్వానాన్ని ప్రధాని కొద్ది వేలు క్రితమే తిరస్కరించారనీ, ఇలాంటి రేగ ప్రతిష్టకు సంబంధించిన విషయాలపై పార్లమెంట్‌ను ప్రధాని తమ విశ్వాసంలోనికి తీసుకోవాలనీ అన్నారు.

చైనా, పాకిస్తాన్‌లలో సంఘర్షణ సమయంలో దేశంలో పూర్తి ఐకమత్యం అవసరం కాగా, పంజాబీ సుబా సమస్యపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయడంలో గల ఆంతర్యాన్ని చర్చించాలని స్వామి రామేశ్వరానంద్ అన్నారు.

వివిధ రాష్ట్రాలలోని అనావృష్టి పరిస్థితిని చర్చించాలని శ్రీ కె. పట్నాయక్ తమ విరామ తీర్మానంలో కోరారు.

యుద్ధ విరమణ రేఖను పాకిస్తాన్ ఉల్లంఘించే సమస్యను చర్చించాలని శ్రీ మధులిమాయే కోరారు. పాకిస్తాన్‌తో భారత దేశానికి ఇది మూడవ యుద్ధ విరమణ అని, ఈ మారు దీనిని పాకిస్తాన్ సరిగా అమలు చేయక పోతే భారతదేశం గట్టి చర్యలు తీసికోవాలన్నారు.

సింధు నదిపై కట్టడాల పునర్నిర్మాణాన్ని కమ్యూ ఖర్చుతో భారతదేశం భరించరాదని, మనం ఇచ్చిన ధనాన్ని మన పైనే యుద్ధానికి తయారయ్యేందుకు వినియోగించవచ్చని శ్రీ ప్రకాష్‌వీర్ శాస్త్రి చెప్పారు.

—:o:—

ఆఫ్రోఏషియన్ సమైక్యత

భారత్‌పై చైనా ఆరోపణ

హాంగ్‌కాంగ్, నవంబర్ 3 : ఆఫ్రో—ఆసియన్ సమైక్యతకు హానికలిగించే విధంగా భారత్ కుట్రచేస్తున్నదని చైనా ఆరోపించింది.

పీపుల్స్ చైనా వార్తాసంస్థ నిన్న ఒక వార్తలో ఇలా పేర్కొన్నది :

"చాలకాలంవరకు రెండవ ఆఫ్రోఏషియన్ సభ నిర్వహణలో అడ్డుపడడానికి భారత ప్రభుత్వం శతథా ప్రయత్నిస్తూ వచ్చింది. కాని ఆఫ్రోఏషియా దేశాలలో ఈ సభ నిర్వహణ విషయంలో కొన్నిచిక్కు లెదురయినవి. ఎల్ల, ఆ దేశాల మధ్య ఇప్పటికీ పరిష్కారం కాకుండాని కొన్ని విభేదాలు తలఎత్తినందువల్ల భారతప్రభుత్వం ఆకస్మికంగా తన వైఖరి మార్చుకొని సహసభ యథాకార్యక్రమం ప్రకారం జరిగాలని పట్టుపడి చేస్తున్నది."

"పాకిస్తాన్, చైనా, ఉత్తర కొరియా, ఉత్తర వియత్నాం, కంబోడియా, టాంజానియా, గినీ, బ్రాజవిల్, కాంగోపంటి కొన్ని దేశాలు మహాసభ వాయిదాను కోరడంలో భారత్ అధికారులలో చైతన్యం కలిగింది. అల్జీరియాలో భారత్ ప్రతిపాదనకు అమెరికా మద్దతు ఇచ్చింది."

ఏడెన్‌లో బ్రిటన్ సైనిక చర్యలు

సమితికి 38 రాజ్యాల విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 3: ఏడెన్ ప్రజలపై బ్రిటన్ సైనికచర్య ప్రమాదకర పరిస్థితిని కలిగించింది, భద్రతామండలి దీనిని పరిశీలించాలని పోలండ్ 38 మంది రాజ్యాల ప్రతినిధులు నిన్న యిక్కడ జరుగుతున్న సమితిలో ఒక మెమొరాండా తీర్మానం ప్రతిపాదించారు.

సమితి ధర్మకర్తృత్వ సంఘానికి సమర్పించబడిన తీర్మానం ఈ భూభాగంలో ప్రజాప్రాతినిధ్య రహితమైన పాలనను ప్రవేశపెట్టడానికి బ్రిటన్ చేస్తున్న యత్నాల పట్ల విచారం వ్యక్తం చేసింది. 1968 నాటికి ఏడెన్‌కు స్వాతంత్ర్యం ఇవ్వాలని తాము అనుకొంటున్నట్లు బ్రిటన్ ప్రకటించింది.

ఈ భూభాగంలో సైనిక స్థావరాలన్నింటిని వెంటనే పూర్తిగా తొలగించాలని, ఈ స్థావరాలు వలన పౌర జనం నుంచి అక్కడ ప్రజలకు విముక్తి కలుగనేయడానికి అవరోధంగా వున్నాయని, ఆ ప్రాంతం ప్రజల శాంతి, భద్రతలకు వవి హానికరమని విబంధ రాజ్యాలు తమ మెమొరాండా తీర్మానంలో పేర్కొన్నవి.

ఏడెన్‌లో ఆత్యయిక పరిస్థితిని తొలగించాలని, ప్రజల స్వేచ్ఛను అరికట్టే శాసనాన్నింటిని తొలగించాలనీ, ఆ ప్రాంతం ప్రజలపై అన్ని నిర్బంధాలకు, ముఖ్యంగా సైనిక చర్యలకు, స్వస్తిచెప్పాలని, రాజకీయ ఖైదీలందరిని విడుదల చేయాలని బ్రిటన్‌ను ఈ తీర్మానంలో కోరడం జరిగింది.

యూరప్ భద్రతకు సమిష్టి పరిష్కారం

ఫ్రాన్స్, రష్యా ప్రకటన

మాస్కో, నవంబరు 3 : ఐరోపా భద్రత సమస్యలకు సంబంధించి, అన్నిదేశాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారంసాధించాలని ఫ్రాన్స్, సోవియట్ రష్యాలు నిన్న విజ్ఞప్తి చేశాయి.

సోవియట్‌రష్యా అధ్యక్షుడు, ఫ్రాన్స్ విదేశాంగమంత్రికి మధ్య జరుగుతున్న చర్చలు ముగిసిన తర్వాత నిన్న వెలువడిన సంయుక్త ప్రకటనలో ఈ విజ్ఞప్తి చేయబడింది.

అన్ని ఐరోపా దేశాల మధ్య సంబంధాలను మామూలు పరిస్థితికి తెచ్చినట్లయితే, ఐరోపా అంతటా సహకారం పెరుగుతుందని అనుకూల పరిస్థితులు నిర్మించబడగలవని సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

—:o:—

భువనేశ్వర్, నవంబరు 3—ఇంపీ సిఐలో, ఒరిస్సా ప్రభుత్వం ధాన్యం నిల్వచేయడానికి గిడ్డంగుల నిర్మాణం చేయాలి. దీనికి కావలసిన యంత్రాలన్నీ కూడా చేకూరుతాయి. ఈ విషయం ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్, కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రమణ్యం, కేంద్ర ఆహార శాఖామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌కు తెలియచేశారు.

వాషింగ్టన్‌లో ఒక వ్యక్తి ఆత్మాహుతి

యుద్ధతంత్ర కార్యాలయం వద్ద సంఘటన

వాషింగ్టన్, నవంబర్ 3—18 మాసాల పసి బాలికను మోచేతిలో పుచ్చుకుని నిన్న ఆదివారం సంధ్య వేళ ఒక యువకుడు ఇక్కడి అమెరికా యుద్ధ తంత్ర కార్యాలయం భవనం మెట్ల వద్ద, అనుకు నిప్పుపెట్టుకున్నాడు. అతడు తర్వాత ఆస్పత్రిలో మరణించాడు. ఆ బాలికను కూడా ఆస్పత్రికి తీసుకు వెళ్లారు. అయితే ఆమె గాయపడలేదు.

నిప్పుపెట్టుకున్న వ్యక్తి నార్మన్ ఆర్. మోరిసన్ (31) గా గుర్తుపట్టారు. అతని ఉద్దేశాలు తెలియకుండానే అతడు మరణించాడు. వియత్నాంలో యుద్ధానికి నిరసనగా ఇతడు ఈ చర్యకు పూనుకున్నట్లు విశ్వసిస్తున్నారు. కార్యాలయ సిబ్బంది తమ ఇండ్లకు వెడుతున్న సమయంలో ఈ సంఘటన జరిగింది.

ఆ వ్యక్తి దొర్లిపోవడంతో ఆ బాలిక కింబడి పోయినట్లు, ఈ సంఘటన చూచిన ఒక సైనికాధికారి చెప్పారు.

ఆ వ్యక్తి మండే ద్రవాన్ని మీద పోసుకుని ఏదో అంటుండగా మంటలు వ్యాపించాయని ఆ సైనికాధికారి చెప్పారు. ఆ ద్రవం పున్న పాత్ర తర్వాత అక్కడ కనుగొన్నారు.

—:o:—

సమితి నిధికి భారత్‌చే 30 లక్షల డాలర్ల విరాళం

సమితి కార్యాలయం, నవంబర్ 3: ఐక్యరాజ్య సమితి ప్రత్యేకనిధి, అభివృద్ధి చెందుతున్న దేశాలకు సాంకేతిక సహాయ కార్యక్రమాలకు భారత్ 30 లక్షల డాలర్లు విలువైన రూపాయలను ఇవ్వటానికి సంసిద్ధత తెలిపింది.

ఈ మొత్తాన్ని రూపాయలుగానే ఖర్చు పెట్టవలసి వుంటుంది.

మొత్తం 99 దేశాలు 16 కోట్ల డాలర్ల మేరకు ఇలాంటి వాగ్దానాలు చేశాయి.

1966 లో కార్యక్రమాలకు మొత్తం 20 కోట్ల డాలర్లు ఖర్చుకాగలదని సమితి ప్రధాన కార్యదర్శి ఊతాంత్ అంటూ వెల్లడించారు.

లక్నో, నవంబరు 2 : [illegible] లక్నోలో [illegible] వాయిదా [illegible] పడినప్పటికీ [illegible] భారత [illegible] ఇక్కడ [illegible] ముఖ్యమంత్రి శ్రీ సదాశివ్ కాన్హేకర్, కేంద్రమంత్రి శ్రీ నిరంజన్ లాల్ మండల్, [illegible] శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ [illegible] ఉన్నారు.

ట్రాఫిక్ దుస్థితి

(1 వ పేజి తరువాయి)

రోడ్డు, [illegible] రోడ్డు, నెల్లిమర్ల స్ట్రయిన్ రోడ్డులో కాలిబాటలు దుస్థితి వల్ల ప్రజలకెంతో అసౌకర్యం కలుగుతోంది. పట్టణ సమీపంగా ఉండు పీలాలు రోడ్డు మీద [illegible] ప్రమాదాలు సంభవిస్తున్నాయి. నాగమల్లితోట పడమటిరోడ్డు, ప్రకాశం రోడ్డు, గోపాలరెడ్డి రోడ్డు వంటి మార్గాలు కాలిబాటలు సరిగాలేక పోవటంతో ప్రజలు రోడ్డు మీదనే నడవవలసి వస్తోంది. మితిమీరిన వాహనాల వేగానికి హడలి పోతున్నారు. బందరు రోడ్డు కొంత విశాలంగా ఉన్నా ఆ రోడ్డు మీద వాహనాలు అమిత వేగంతో పోతూయేమో ఆ రోడ్డు మీద కూడ ప్రమాదాలు ఎక్కువగా వింటాము.

సూచనలు

రోడ్లు మీద రద్దీ తగ్గించటానికి ప్రజలు రోడ్డు మీద నడవటం అవసరం లేకుండా కాలిబాటలు నిర్మించటం ఉన్నచోట్ల ఆక్రమణలను నిర్దాక్షిణ్యంగా తొలగించటం అవసరం.

అవకాశమున్న చోట్ల రోడ్డు విశాలం చేయటం రోడ్లమీద ఉన్న కూరగాయల మార్కెట్లను భవనాలలోకి మరలించటం, బందరు రోడ్డు మీదగా పట్టణంలో ప్రవేశించి నేరుగా పోయే వాహనాలను బెంజి కంపెనీ సమీపంలో నిర్మించిన రహదారి బిడ్జి మీదుగా కృష్ణలంక రోడ్డు మీదుగా తరలించే అవకాశం పరిశీలించటం, అలాగే ప్రభుత్వ కళాశాలవద్ద ఒక రహదారి బిడ్జి నిర్మాణంచేసి ఏలూరునైపు నుంచి పట్టణంలో ప్రవేశించే పరాపరిపాయే వాహనాలను అలంకారటాకీసు ముందురోడ్డు మీదుగా తరలించటం, పట్టణంలో తిరిగే ట్రాఫిక్ 'వన్వే మార్గం ఒకటి' పోయే మార్గం 'వేరొకటి'గా ఏర్పాటు చేయటం ఎంతో అవసరం. పట్టణంలో అవసరమైన ప్రాంతాల్లో రాంపులమీద మరికొన్ని రహదారి వంతెనలు కాలువపక్క రిక్షా వంతెనలు నిర్మాణం చేయటం కూడ అవసరం. పట్టణం విస్తరించి పోతున్న కారణంగా కొత్త రోడ్లు నిర్మాణం కూడా జరగాలి. లేకపోతే ఒక ప్రాంతానికి మరొక ప్రాంతానికి కలయిక లేక 'అసౌకర్యత్వత్' (జామ్) అనే మాట్ల లేగి రావాల్సి వస్తుంది.

నిజానికి యిప్పటివన్నీ చిన్నరెట్లు కాబట్టి ఇప్పటికే ఇన్ని లంగ్రప్రదేశాలు రెండవ మహాయుద్ధానికి ఎన్నో సేపు సార్థకం కాకుండా అర్థరహితమై పోతున్నాయి. లేకపోతే "మనరాజధాని నగరం ప్రత్యేక నగరంగా మారిపోయి" యుద్ధాల ప్రమాదం [illegible] [illegible] [illegible]

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసువామ సం. కార్తీక శు॥ ఏకాదశి
1965 సం. నవంబరు 4 గురువారం
గురు॥ ఏకాదశి : పూర్తి ; ఉత్తరాషాఢ : ఉ. 9—48; వర్జ్యం: సా. 4—46 మొదలు 6—30 వరకు.

1965 సం. నవంబరు 5 శుక్రవారం
శుక్ర॥ ఏకాదశి : ఉ. 6—38 ; పూ. భా : సా. 11—55 ; వర్జ్యం: రా. 10—11 మొదలు 11—54 వరకు.

ఆంధ్రపత్రిక

ఒకురేయని యొవరించిన
సకలార యుప్రియము తన పనంబునకును దా
నొనుకు దవి సేయుటకునికి
చరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసువామ సం. కార్తీక శు॥ ఏకాదశి
గురువారం

చిన్ననీటి వనరుల-కేంద్రం వైఖరి

ఆహారోత్పత్తికి గాని, వ్యవసాయాభివృద్ధికి గాని పెద్ద ప్రాజెక్టులతో గాక, చిన్న తరహా మధ్య రకం నీటి పారుదల సౌకర్యాలను ఎక్కువగా సమకూర్చడం వలన అనుకొన్న ఫలితాలు తొందరగా ఒనగూడి వస్తాయన్నది నిర్వివాదమైన విషయం. పెద్ద ప్రాజెక్టులు అంటూ పెట్టుకొన్నప్పుడు అవి అవయోగంలోకి వచ్చే సరికి చాలా కాలం పడుతుంది. పైగా నిర్మాణం వ్యవహారం కూడా అనేక రకాలైన ప్రతిబంధకాలకు లోనౌతూ ఉండడం కద్దు. మన రాష్ట్రంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఇందుకు ప్రథమ ఉదాహరణం.

అయితే పెద్ద ప్రాజెక్టుల నిర్మాణంలో ఉండే ఉపయోగం వద్దంటి ఇది. ఎక్కువగా కొత్త భూములను సాగులోనికి తీసుకొని రావడం ఈ ప్రాజెక్టుల నిర్మాణం వలన సాధ్యమవుతుంది. ఈ ప్రాజెక్టుల ఆయకట్టు ప్రాంతంలో గాని, విస్తరణ ప్రాంతంలో గాని చిన్న తరహా నీటి వనరులకు గాను నిర్మాణపు పనులు సాగిస్తే, అనంతరం అవి పనికి రాక, డబ్బు వృథా అయిందే అన్న అభిప్రాయానికి దారి తీయవచ్చు. అందువల్ల కొందరు పెద్ద ప్రాజెక్టుల నిర్మాణమే ప్రశస్తమని భావిస్తున్నారు. ఇది నిజమే కావచ్చు కాని పనులు తొందరగా జరగవు.

అందుకే మన ప్రణాళికలలో చిన్న తరహా నీటి వనరులకు, మధ్య రకం ప్రాజెక్టులకు కూడా ప్రాధాన్యం ఇస్తూ వచ్చాము. ఆహార పరిస్థితి విషమం అవుతున్న కొద్దీ చిన్న తరహా నీటి వనరుల ఆవశ్యకత అధికంగా గుర్తించబడింది. నాలుగు సంవత్సరాల క్రిందట కేంద్ర ప్రభుత్వమే ఈ సంగతిని బాగా మనస్సుకు పట్టించుకొన్నది. చిన్న నీటి వనరుల అభివృద్ధికి గాను రాష్ట్రాలకు అదనంగా సహాయం చెయ్యడానికి కూడా సంకల్పించింది. రాష్ట్రాలను ఈ విషయమై హెచ్చరించను కూడా హెచ్చరించింది.

ఆ నాలుగు సంవత్సరాల క్రిందట, ఈ ఆలోచన ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో చిన్ననీటివనరుల అభివృద్ధికి 7 స్థానిక కోట్ల రూపాయలు దాకా సహాయం చెయ్యాలనదని కేంద్రం వాగ్దానం చేసింది. ఆ వాగ్దానాన్ని దృష్టిలో పెట్టుకొని, రాష్ట్ర ప్రభుత్వం ఈ రకం కార్యక్రమాలపై దాదాపు 10 కోట్ల రూపాయలు దాకా వెచ్చించింది. ఇందులో రు 7 స్థానిక కోట్లు "ఓవర్ డ్రాఫ్ట్" అని కేంద్రం వాగ్దానం దృష్ట్యా ఈ ఓవర్ డ్రాఫ్ట్ తీసుకోబడినదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి హైదరాబాద్‌లో జరిగిన ఆహారోత్పత్తి గోష్ఠిలో మాట్లాడుతూ వెల్లడి చేశారు.

కేంద్ర ప్రభుత్వం ఇస్తానన్న సహాయాన్ని ఇవ్వలేదని. వాగ్దానభంగం జరిగిందనికూడా ముఖ్యమంత్రి అన్నారు. నాలుగు సంవత్సరాలు క్రింద ఇచ్చిన మాటను కేంద్ర ప్రభుత్వం నిలబెట్టుకోలేక పోయిందంటే, అందులో మా ఆహార పరిస్థితి విషమం అవుతున్న సందర్భంలో ఇది ఇట్లా జరిగిందంటే ఎవనాలో అర్థం కాకనే ముఖ్యమంత్రి దీనిని వాగ్దానభంగంగా అభివర్ణించి ఉంటారు. నిజం చెప్పాలంటే ఈ జరిగిన పని అంతకన్నా విపరీతమైనదనే చెప్పవలసి ఉంటుంది.

దీనినిబట్టిమనం కేంద్రంలో అధికోత్పత్తిని గూర్చి మాటల్లో చూపబడుతున్నంత శ్రద్ధ, చేతల్లో చూపబడటం లేదని వ్యక్తం అవుతున్నది. ఇప్పటికి కూడా కేంద్రం చిన్ననీటి వనరుల అభివృద్ధిని గురించి మాట్లాడటం జరుగుతూనే ఉన్నది. ప్రధాన మంత్రి దగ్గర నుండి, నీటి పారుదల మంత్రి దాకా ఈ విషయాన్ని గురించి మాట్లాడుతున్నారు. చిన్న నీటి వనరుల ప్రాముఖ్యాన్ని గురించి ఉద్బోధలు, ఉద్ఘోషణలు చేస్తున్నారు కాని పనులు సానుకూలంగా జరిగేట్లు మాత్రం వ్యవహరించడం లేదు. నాలుగు సంవత్సరాల క్రిందటి వాగ్దానం విషయంలో ఒక రాష్ట్రం అనుభవం ఇట్లా ఉన్నప్పుడు, తక్కిన రాష్ట్రాల అనుభవం కూడా ఇంతకన్నా మెరుగ్గా ఉన్నదని ఎట్లా అనగలం? కొత్త వాగ్దానాలు సరిగ్గా అమలు కాగలవని ఎట్లా భావించగలం?

ఇప్పుడు ఈ వ్యవహారం ఇట్లా జరగడాన్ని కేంద్ర ప్రభుత్వం, ప్రణాళికా సంఘం వారు కూడా పరిశీలన చెయ్యవలసి ఉంది తలపెట్టిన పనులు తలపెట్టినట్లు జరిగితే, ఉభయత్రా సుఖంగా ఉంటుంది. లేకపోతే క్లేశాలు ఏర్పడటమే గాక, పనులు అనుకొన్నట్లు జరగవు. అందువల్ల జీవం నష్టపడుతుంది. కాబట్టే ఇప్పుడు ఆంధ్ర ముఖ్యమంత్రి పెల్లడించిన తబ్బీలను గూర్చి సూక్ష్మ పరిశీలనం జరిపించి, ముందు ముందు ఇటువంటి వాగ్దానాలు సవ్యంగా నిర్వర్తించగలందులకు తగువిధానాన్ని, పద్ధతిని ఏర్పాటు చేసుకొనడం అవసరమై గోచరిస్తున్నది.

—:o:—

'నా ప్రాణాలకే ముప్పుపంగ' సుకర్నో వెల్లడి

సింగపూర్, నవంబర్ 2—తన ప్రాణాలకే ప్రమాదంపుట్లు ఇండోనేసియా అధ్యక్షుడు సుకర్నో తన మంత్రివర్గ సందర్శకులకు చెప్పారు.

"దేశ నిధి భారం చేయను దేశానికేది మంచిదో అదే చేస్తాను" అని ఆయన అన్నట్లు జకార్తా రేడియో ప్రసారం చేసింది.

పరిస్థితుల నడుమలోకి తెచ్చే విషయంలో తన సహచరుల కృషి సంతృప్తికరంగా లేదని, పరిణామాలు విషమంగా పుంటాయనే భయం వుండకుండా, ఎదుర్కొనవలెనని శ్రీ సుకర్నో అన్నారట.

కాబూల్‌లో సరిహద్దు గాంధి-7

జీవనోపాయం సంధ్యలోను ఉత్సాహం రూపు కట్టినట్లు బాదషాఖాన్ సుదల ఖుదాయి ఖిద్మత్‌గార్ ఉద్యమం ప్రారంభించదలచారు తమ పాత కాలపు సాధనాలతోనే తమ లక్ష్యాలను సాధించదలచుకున్నారు. ఇదొక ఆశ్చర్యం! ఈ ఆశ్చర్యోత్సాహాలలోను రేఖామాత్రంగా ఆయనలో కనిపించే నిర్వేదం భారత దేశం తమను గాలికి వదలిపెట్టినదని, తమ వాగ్దానాలు నిలబెట్టుకోలేదనన్నీ. పక్తూనిస్తాన్ నిర్మాణానికి గాంధీజీ చేసిన వాగ్దానం పూరించే బాధ్యత భారత దేశం దని బాదషాఖాన్ అంటున్నారు ఈ అఖరి వ్యాసంలో శ్రీ ప్యారేలాల్ బాదషాఖాన్ ఉత్సాహ నిర్వేదాలను యథాతథంగా వర్ణించారు.

"పీరు ప్రస్తుతోద్యమం నిర్వహించడంలో ఎదుర్కొంటున్న కష్టాలేమిటి?" అని ప్రశ్నించాను.

"మొట్టమొదటి చిక్కు స్వార్థపరులు. వారికి ప్రజాస్వామ్యమంటే కొంచెం బెదురు. కనుక నే నన్న భయమే. ఈ భయాన్ని స్వార్థపరులమీదా లక్షలకొద్దీ ప్రచారం చేస్తున్నారు. అయితే, ప్రజలలో విశ్వాసం త్యాగం చేయాలనుకుంటాం. "మీరు భారంగా పుండగూడదని మా అభిప్రాయం కాదు. ఇతరులు కూడా భారులు కావడానికి తోడ్పడాలి. దాని వల్ల భయపడుతున్నారా?" అని ఖాన్‌తోనే అన్నాను. "అవును మాకు ఏకాటి భయమూ లేదు." అని వారు సమాధానం చెబుతారు. అని బాదషాఖాన్ ఉత్సాహంలో అన్నారు.

"ప్రజలు పూర్తిగా మా వైపు ఉన్నారు" అంటూ ఆయన ఇంకా ఇలా చెబుతూపోయారు. "భారత్‌లో నేను పర్యటించినప్పుడు, బాయరు, బాలికలు, స్త్రీలు, పురుషులు నన్ను చూడడానికి తండోప తండాలుగా మిద్దెలమీద, మేడలమీద, చెట్లమీద కూడా ఎక్కి వేచిఉండడం మీరు చూచే ఉంటారు. వారు నావద్దకు వచ్చినప్పుడు నేను వారితో మీరు నాదీదార్ (దర్శనం) కోసం వచ్చారు. నా చెతులు ముద్దుపెట్టుకొని, నాకు మద్రానాలు (నజరానాలు) ఇవ్వడానికి వచ్చారు. వాటిపల్ల మీకు నవాబ్ (పుణ్యం) వస్తుందని మీకు ఏదో చెప్పారు. ఇదంతా మా విశ్వాసాన్ని, ఆమోదాన్ని తమ స్వార్థానికి వినియోగించుకోవడానికి కొందరు చేసే దుష్ప్రచారం. నాకు ఇవేవీ అక్కరలేదు. మీకు సేవ చేయాలన్న దొక్కటే నా వాంఛ. మీరు ఖుదాయి ఖిద్మత్‌గార్లు కావడానికి తగిన విషయాలు బోధించడమే నా వాంఛ. ఎందుకంటే అల్లా సృష్టించిన జీవులకు సేవ చేయడం ద్వారా తప్ప అల్లాను సేవించడం సాధ్యంకాదు." అని నేను వారితో అంటుంటాను.

"ఇప్పుడు మీరు ప్రారంభించిన ఉద్యమం పూర్వం మీరు వాయవ్య సరిహద్దు రాష్ట్రంలో నడిపిన ఉద్యమంలాగ ప్రజాదరం పొందుతున్నదా? లేక మార్పేమైనా ఉన్నదా?" అని ప్రశ్నించాను.

ఆయన ఇలా అన్నారు: "మార్పున్నది. ఇప్పుడు పొందుతున్న ప్రజాదరం మొదటిదాన్ని గూర్చిది. పూర్వం ఉద్యమాల్లో ప్రజలేమో బ్రిటిష్ సరిహద్దువల్ల అవినీతిపరులు, చిత్తస్థైర్యంలేనివారు, బానిసబుద్ధితో బాధపడేవారు. ప్రస్తుతం మాతో పనిచేసేవారు వక్రబుద్ధి లేనివారు, ముందు వారితో పోలిస్తే అవినీతి లేనివారు. వారు స్వాతంత్ర్యంలో పెరిగిన వారు. కనుక నా పని చాల సులువయింది. ప్రజలు తమకు తామే మా ఉద్యమాన్ని ఆదరిస్తున్నారు."

"అయితే, వారికి క్రమశిక్షణ అలవరచడం నిదానమూ, కష్టమూకదా?" అని ప్రశ్నించాను. "వారు యోధులు కావడంవల్ల ఇది పరకే క్రమశిక్షణ నేర్చుకున్నారు. మేము చేయవలసిందల్లా దానికి ఆహింసాత్మకమైన రూపు మిచ్చడమే" అని ఆయన జవాబు చెప్పారు.

"భారత్ మీ ఎర్పాట్ని అలవరిస్తే మీకు వ్యక్తిగతంగా నష్టం కలుగదా? మీకూ పాకిస్తాన్‌కువుండే సమాధానాలు పాడైపోవా?" అని నా మనసులో మెదిలే భయాన్ని మాటలలో తెలియజేశాను.

"నాకు సంబంధించినంతవరకు పాకిస్తాన్‌తో తెప్పతగిలేశాను. ఇక పాకిస్తాన్‌కు తగిలి వెళ్లడం. ఇక పాకిస్తాన్‌తో సమాధానపడే అవకాశమొస్తే, పూర్తిగా జూస్తాం" అని ఆయన అన్నారు.

"నేను అన్ని విధాల ప్రయత్నించి విఫలుణ్ణయాను. ఆఖరుకు విధిలేక నేను నిర్ణయించుకొన్న దేమటంటే, పాకిస్తాన్ చక్కబడవు రానిదని. భారతదేశం బతకటానికి, అరడజను కాశ్మీర్‌లను ఇచ్చినా, పాకిస్తాన్‌లో శాంతి నెలకొనదు. నా విశ్వాసం పూర్తిగా చెల్లాచెదురైపోయింది. పాకిస్తాన్‌తో ఇక నాకు ఏకాటి ప్రమక్తీ వుండదనే అనుకుంటున్నాను. 'ఏజయువో, వీరస్వర్గమో'—ఖుర్తా నిస్తాన్‌ను సాధించన్నా సాధిస్తాను. లేక దాని కోసం పోరాడుతూ అమరులన్నా అవుతాను" అన్నారు బాదషాఖాన్.

"భారతదేశానికి ఎచ్చే ఉద్దేశమేమైనా ఉందా?" అని అడిగాను.

"ఖుర్తాన్ల అల్లా వుంటే సహాయం చేస్తా అన్నారు. ఇప్పుడు పాకిస్తాన్ ఉనికిలోనే లేదు. ఇప్పుడు ఆ దేశం ఎక్కడ ఉన్నదో నాకు తెలియ



రక్షణశాఖామంత్రి శ్రీ వై. బి. చవాన్ మధ్యప్రాంత సైనిక ప్రధాన సైనికాధికారి లెఫ్టినెంట్ జనరల్ కె. బుదూర్‌సింగ్‌తోపాటు ఉత్తర ప్రదేశ్‌లోని అగ్రశ్రేణి ప్రాంతాలను పరిశీలించినప్పుడు సైనికులను ప్రోత్సహించారు.

శోచనీయమైన విదేశాంగ విధానం

స్వతంత్రపారీ విమర్శ; వాస్తవతాయుతమైన దౌత్యనీతిని రూపొందించాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 3:

కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న శోచనీయమైన విదేశాంగ విధానాలవల్ల భారతదేశం ఏకాకి అయిపోయిందనీ, చైనా ప్రహారం దృష్ట్యా, ఈ ఏకాకి తనాన్ని అంతమొందించడానికి విదేశాంగ విధానాన్ని సమూలంగా పునర్విమర్శచేసి, వాస్తవికతాయుతమైన దౌత్య నీతిని అనుసరించాలనీ, స్వతంత్రపార్టీ జాతీయ కార్యనిర్వాహక వర్గం నిన్న ఒక తీర్మానంలో కోరింది.

ఇటీవల జరిగిన పోరులో సులేసియా, సింగపూర్‌లు తప్ప మరెవరూ భారతకు సహకరించలేదని కార్య నిర్వాహకవర్గం తీర్మానంలో పేర్కొన్నది.

కాశ్మీర్‌లో నుంచి పై దొంగలను ప్రవేశపెట్టడం కార్యనిర్వాహకవర్గం 'పూర్తిగా' వ్యతిరేకించింది.

కాశ్మీర్‌పై దురాక్రమణను నిరోధించేందుకు, అతిక్రమణల నివారణకు అన్ని చర్యలూ తీసుకోవాలనీ, ఉభయ దేశాలమధ్య సన్నిహిత స్నేహ సంబంధాలు ఏర్పడేరోజు వస్తే అందుకు పాకిస్తాన్ యిష్టత లేకపోతే, కొరకరాని వెలిబుచ్చితే అందుకుకూడా సిద్ధంగా వుండాలని తీర్మానం పేర్కొన్నది.

తీర్మానంలో ఇంకా ఇలా వుంది: "అక్రమ ప్రవేశాలు జరుగుతున్నప్పుడు కాశ్మీర్ ప్రజల సహృద్భావమను నిర్ణయాత్మకమైన ప్రాముఖ్యతను కలిగి వుంటుంది. సాయుధ దురాక్రమణ జరిపినందువల్ల పాకిస్తాన్ ప్రభుత్వం కాశ్మీర్ సమస్యపై చర్చించే హక్కు కోల్పోయినా, కాశ్మీర్ ప్రజలపట్ల భారతకున్న బాధ్యతలు తగ్గవు.

"అందువల్ల కాశ్మీర్ ప్రజలకు, భారతకు సమష్టిగా ప్రయోజనకరమనూ, ఆమోదయోగ్య అయిన పరిష్కారాన్ని సకాలంలో సాధించాలి."

కాశ్మీరీ నాయకుల అరెస్టుకు కార్యనిర్వాహకవర్గం వివరం వెలిబుచ్చింది. కాశ్మీర్ విషయంలో వారి అభిప్రాయాలు ఎటువంటివైనా, పాక్‌తో కలియటానికి వారు వ్యతిరేకులని కార్యనిర్వాహకవర్గం పేర్కొన్నది.

రెండు రోజులుగా జరిగిన కార్యనిర్వాహక వర్గ సమావేశం నిన్న ముగిసింది. సమావేశానికి గ్రీయుతులు సి. రాజగోపాలాచారి' కె. ఎం. మున్షీ, మసానీ, మహారాణీగాయత్రి దేవి ప్రభృతులు హాజరైనారు. శ్రీ రంగా అధ్యక్షత వహించారు.

డిగ్రీ పరీక్షలకు ప్రైవేట్ అభ్యర్థులకు అనుమతి

వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తీర్మానం

తిరుపతి, నవంబర్ 3: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాంతంలో పరిసరాల రెండేళ్లు నివాసమున్న అభ్యర్థులను ప్రైవేట్‌గా పి. యు. సి., డిగ్రీ పరీక్షలకు హాజరుకావడానికి అనుమతిస్తూ విశ్వవిద్యాలయం విద్యా విషయక సంఘం మొన్న ఒక తీర్మానం చేసింది.

సైనిక దళాలలో స్వచ్ఛందంగా సేవ చేయడానికి ముందుకు వచ్చిన వైద్య విద్యార్థులకు పెక్కు సదుపాయాలు కలుగజేసేందుకు ఈ సంఘం అంగీకరించింది.

సమావేశానికి హాజరైన గౌరవ సభ్యుడు డాక్టర్ బి. గోపాలరెడ్డి ప్రైవేట్ అభ్యర్థులను అనుమతించే విషయంలో ఆంక్షలు విధించడాన్ని వ్యతిరేకించారు. దేశంలో అన్ని ప్రాంతాల విద్యార్థులు ప్రైవేట్‌గా ఈ విశ్వవిద్యాలయం పరీక్షలకు హాజరు కావడానికి అనుమతించి ఆదర్శప్రాయం కావాలని ఆయన సూచించారు.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, నవంబర్ 3: కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ ఉస్మానీగంజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	70—80
2. చిన్న జొన్నలు	
3. పచ్చ జొన్నలు	52—57
4. పసుపు	105—125
5. కందులు	84—94
6. ఎర్రకందులు (చిన్నవి)	75—84
7. పెసలు	87—92
8. మినుములు	79—80
9. లంకలు	
10. శనగలు	159—160
11. ఉలవలు	65—66
12. తెల్లనువ్వు	36—51
13. పిచ్చి	250—334
14. చింతపండు	160—230
15. ఉల్లిగడ్డ	25—30
16. గోధుమలు	110—122
17. ఎర్ర గోధుమలు	
18. మక్క గోధుమలు	120.00
19. కుసుమలు	90—93
20. నువ్వులు	175—190
21. ఇలాతి పలుకు చిన్నది.	118—139
22. ఇలాతిపలుకు పెద్దది	145—165
23. ఆముదాలు	98—100
24. ప్రత్తి గింజలు	70—75
25. మంచినూనె	
26. పెద్ద కందిపప్పు	125—128
27. చిన్న కంది పప్పు	110—114
28. మినప్పప్పు	98—103
29. పెసరపప్పు	114—119
30. శనగపప్పు	
31. సీతిశనగపప్పు	105—121
32. లంకపప్పు	
33. ధనియాలు	250—270
34. ఇలాతికాయ	95—105

వెండి మార్కెట్

హైదరాబాద్, నవంబర్ 3: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, సరుకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాద్, ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 300—00
2. వెండి 10 గ్రాములు రు. 3—10

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, నవంబర్ 3:

వెండి కిలోగ్రాం	రు. 311—00
వెండి చిల్లరధర 10 గ్రాములు	రు. 3—15

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100కిలో గ్రాములు రెడి	రు. 320—00

వేరుశనగకాయలు

బోల్డు 80 కిలోగ్రాములు	
సుపీరియర్	
కొడ్డై పటాణి	రు. 96—00 120—00

ఆముదం

100 కిలోగ్రాములు	
తిరువత్తూరు	రు. 232—00

కొబ్బరినూనె

స్పెషల్ ఎం. ఎస్	రు. 87—50
లోస్	రు. 86—00
రాజా	రు. 86—50

వేరుశెనగపిండి

72 కిలోల బస్తా	రు. 36 50

రాష్ట్ర వార్తలు

లఘు పరిశ్రమలకు ఋణ సదుపాయాలు

తెనాలి సమావేశంలో చర్చ

తెనాలి, నవంబర్ 2—గుంటూరు జిల్లా లఘు పరిశ్రమల సంఘం కార్యవర్గ సమావేశం గత నెల 27 వ తేదీన ఇక్కడ శ్రీ పి. ఎస్. వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. గ్రామీణ పారిశ్రామికీకరణ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ సి. ఆర్. దేశికన్, వాణిజ్య పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ప్రసాదరావుగారలు హాజరయ్యారు. తెనాలి స్టేట్ బ్యాంకు ఏజంటు శ్రీ ఎ. శ్రీరామారావు ప్రత్యేకాహ్వానంపై హాజరయ్యారు.

డిసెంబర్ మొదటివారంలో గుంటూరులో జరిగే సదస్సుకు సంపూర్ణ సహకారంఅందజేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. లఘు పరిశ్రమికులకు ఋణ సదుపాయం చేసేందుకు గల వివిధ అవకాశాలను గురించి వివరంగా చర్చించారు.

సర్వశ్రీ ఎం. ఎల్. కాంతారావు, పి. సుబ్బారావు, అక్కల వెంకట్రామయ్య, లక్ష్మయ్యగారలను కార్యవర్గంలో చేర్చుకున్నారు. రక్షణ నిధికి 116 రూపాయలు విరాళ మిచ్చేందుకు నిర్ణయించారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్. శ్రీనివాసాచార్య వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

విజయనగరం విజ్ఞాన వేదిక కార్యవర్గం ఎన్నిక

విజయనగరం, నవంబర్ 2—ఇటీవల ఇక్కడ స్థాపించబడిన "విజ్ఞానవేదిక" కార్యనిర్వాహకులకోటామోతీమహాలులో సమావేశమై సంఘం తాలూకు ముసాయిదా లక్ష్యాలను, నియమావళిని చర్చించారు. సమావేశానికి శ్రీ వసంతరావు వేంకటరావు అధ్యక్షత వహించారు. సమావేశ కర్త శ్రీ భాట్టం శ్రీ రామమూర్తి, (ఎమ్. ఎల్. ఎ.) నియమావళి ముసాయిదాను చదువగా సభ్యులు స్వల్పమైన సవరణలతో దానిని ఆమోదించారు. ఈ సంఘ ప్రథమ కార్యవర్గంగా ఈ క్రింది వారిని ఎన్నుకొనడమైనది.

గౌరవాధ్యక్షులు: శ్రీ వసంతరావు వేంకటరావు, అధ్యక్షులు: శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, (ఎమ్. ఎల్. ఎ.), ఉపాధ్యక్షులు: శ్రీ ఎమ్. వి. రామదాసు, శ్రీ వై. నారాయణమూర్తి, ప్రధాన కార్యదర్శి: శ్రీ పి. ఎల్. పి. రాజు, కార్యదర్శి: శ్రీ ఆదివెళ్ల ప్రకాశరావు, కోశాధికారి: శ్రీ పి. వి. కృష్ణమూర్తి రాజు, మరి కొంత మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనడమైనది. (స్వ.వి.)

నిడుబ్రోలులో రైఫిల్ శిక్షణ కేంద్రం

నిడుబ్రోలు, అక్టోబరు 28: పౌరులందరూ అత్యవసర పరిస్థితిలో పాల్గొనగలిగే తర్ఫీదు పొందటం ప్రధానమైన విధి అని ఆర్. డి. ఒ. శ్రీ జి. వెంకటరెడ్డి, ఇటీవల యిచ్చిన పి. బి. ఎస్. కళాశాల ఆవరణలో పౌరుల రైఫిల్ శిక్షణ కేంద్రానికి ప్రారంభం చేస్తూ చెప్పారు. పౌరరక్షణకు స్త్రీలు పురుషులను ఉత్సాహపూరితులను చేసి, దేశ స్వేచ్ఛను పాటుపడాలని సూచించారు.

పౌర రక్షణ, దేశస్వాతంత్ర్య రక్షణను చాల అవసరమనీ, పరిహార్యం రక్షణ తరువాత పౌరరక్షణ ప్రాధాన్యం వహిస్తుందనీ శ్రీ జి. వెంకటరెడ్డి అన్నారు. పబ్లిక్ డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ హనుమంతరెడ్డి దికపత్యం, సూపరింటెండెంటు పౌరరక్షణ కృషిలో పాటుపాటీలు పడటం చాల ముఖ్యమని అన్నారు.

జిల్లా కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వి. శేషగిరిరావు, డా. చంద్రప్రభాకర్ పి. బి. ఎస్. కళాశాల ప్రధానోపన్యాసకులు శ్రీ శ్రీమన్నారాయణ కూడ దేశరక్షణ, శాంతి గురించి మాట్లాడారు. కళాశాల కమిటీ కార్యదర్శి శ్రీ పి. బుచ్చినాయుడు సభకు అధ్యక్షత వహించారు.

సభలు - సమావేశాలు

శ్రీశైలంలోని అఖిలభారత ఆర్యవైశ్య పత్రికావిలాసంలో ఈ నెల 4 వ తేదీనుంచి 10 వ తేదీ వరకు 'శ్రీ సి. ఆర్. ఆర్' నామ సప్తాహము, 11 వ తేదీన పూర్ణాహుతి జరుగును.

నెల్లూరు జిల్లాలో అనావృష్టి పరిస్థితి

పరిషత్తు అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డి ప్రకటన

నెల్లూరు, అక్టోబర్ 31: నెల్లూరు జిల్లా క్షామ పరిస్థితులను గురించి జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి నిన్న ముఖ్యమంత్రికి ఈ కింది విధంగా తెలియజేశారు.: "జిల్లాలో అధిక ప్రాంతంలో క్షామ పరిస్థితి ఉంది. 13 తాలూకాలకు 11 తాలూకాలలో 30 వానాణి, మెట్ట పైర్లు అనావృష్టి ఫలితంగా నాశనమయ్యాయి.

"ఈశాన్య ఋతు పవనాలలో వర్షం పడలేదు. రాపూరు, వెంకటగిరి తాలూకాలలో క్షామపరిస్థితి తీవ్రంగా ఉంది. దర్శి, పొదిలి, కనిగిరి, ఉదయగిరి, ఆత్మకూరు తాలూకాలలో చోళ్లు, వేరుశనగ పైర్లు బాగా దెబ్బ తిన్నాయి. మెట్ట తాలూకాలలో ఆముదాలు మినప పైర్లు తెగుళ్లవల్ల పూర్తిగా దెబ్బ తిన్నాయి. సూళ్లూరుపేట, గూడూరు తాలూకాలలో మూడవ భాగం ఇంతవరకు నార్లు వేయలేదు. వరి పంట ఎండిపోతున్నది.

"మెట్ట తాలూకాలలో పెద్ద, చిన్న చెరువులు ఎండి పోయాయి. పెన్నా డెల్టా కింద నెల్లూరు, కావూరూ తాలూకాలలో కూడా పంటల పరిస్థితి అసంతృప్తికరంగా ఉంది. అక్కడ మొలగొలుకులు (వరిపైరు) తెగుళ్లు పట్టి దెబ్బతిన్నాయి. లక్ష ఎకరాలు సాగుకు నీరు సరఫరా చేసే కనిగిరి రిజర్వాయరులో 15 రోజులకు సరిపడిన నీరు మాత్రమే ఉంది. నెల్లూరు, సర్వేపల్లి రిజర్వాయర్లకింద పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉంది."

ఒంగోలులో పౌరులకు రైఫిల్ శిక్షణ

ఒంగోలు, అక్టోబరు 2: దాడిమూకలను వెడంగొట్టి శాంతి కాపాడుటకోసం, రైఫిల్ శిక్షణ కార్యక్రమంలో యువకులు పాల్గొని బాగా తర్ఫీదు పొందుటకై "పెద్ద సంఖ్యలో" వారిని రైఫిల్ శిక్షణ కేంద్రంలో చేర్చుకోవాలని, స్థానిక రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ జి. వెంకటరెడ్డి, అక్టోబర్ 7 ఉదయం యిచ్చట చెప్పారు. పౌర రైఫిల్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంలో శ్రీ రెడ్డి మన దగ్గరలో ప్రమాదం యేదీ లేదని మాట్లాడకుండా కూర్చోరాదని పౌరరక్షణ కృషిలో ప్రతి ఒక్కరూ ప్రభుత్వంతో సహకరించాలని దేశ రక్షణకు పౌర రక్షణ కూడ చాలా ప్రధానమని, ఉద్బోధించారు.

ప్రారంభోత్సవ సభకు జిల్లా కాంగ్రెసు పిండు యేర్పాటయింది.

ఆధికోత్పత్తి సాధనకు ప్రభుత్వ సహకారం

గరగపర్రు సభలో మంత్రి రాఘవులు హామీ

గరగపర్రు, నవంబర్ 2: అధికాదాయోత్పత్తి సాధనకు రైతులకు అన్నివిధాలా తోడ్పడుతామని ప్రభుత్వ ఆర్థికమంత్రి ప్రజా పబ్లిక్‌వర్క్స్ శాఖామంత్రి శ్రీ తానేటి వీరరాఘవులు గత నెల 24 వ తేదీన భీమవరం తాలూకా గరగపర్రు హైస్కూల్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ పేర్కొన్నారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ గోకరాజు శ్రీరామరాజు అధ్యక్షతవహించారు. మంత్రి గ్రామానికి రాగానే భీమవరం భూమి తనఖా బ్యాంకు అధ్యక్షుడు శ్రీ పెమ్మెత్త సత్యనారాయణరాజు, సంఘాయతీ అధ్యక్షుడు శ్రీ మంతెన అప్పలరాజు ప్రభృతులు స్వాగతం చెప్పి ఊరేగింపులో పాటశాలకు తీసుకువెళ్లారు.

సర్వశ్రీ నాయుడు వెంకట్రామయ్య (ఎం. ఎల్. ఎ.), గొల్లముక్కల రామచంద్రరాజు, పి. వి. ఎల్. తిమ్మరాజు, దంతులూరి రామరాజు ప్రభృతులు వేదిక నలంకరించారు. మంత్రివెంట పలువురు అధికారులు, కాంగ్రెస్ ప్రముఖులు వచ్చారు. సంఘాయతీ అధ్యక్షుడు శ్రీ మంతెన అప్పలరాజు మంత్రికి స్వాగత పత్రం సమర్పించారు.

కిన్నెరపురం ఫారంలోనివారు భూములు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై శ్రీ పెరుమాళ్ల వెంకటేశ్వర్లు మంత్రికి విజ్ఞాపనపత్రం సమర్పించారు.

మంత్రి శ్రీ రాఘవులు మాట్లాడుతూ, ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితిని వివరించి, రక్షణనిధికి ఉదారంగా నిధులు యివ్వవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ తాలూకాకు చెందిన మనవేదేవ పట్నం వాస్తవ్యుడు సుబేదారు రాజు అమృత్‌సర్ పట్టణాన్ని కాపాడడంలో ప్రదర్శించిన అసమాన పరాక్రమాన్ని, దేశభక్తిని శ్రీ రాఘవులు శ్లాఘించారు. గుంటూరు జిల్లాకు చెందిన హవల్దార్ పోతరాజు సేవలను కూడా మంత్రి ప్రస్తావించారు.

దేశరక్షణనిధికి ఇద్దరు బాలికలు సమర్పించిన చిత్రాలు; రాధాకృష్ణన్‌ల చిత్రపటాలను వేలంవేయగా శ్రీ చెన్నూ చిత్రపటాన్ని శ్రీ మంతెన రామరాజు 116 రూపాయలకు, రాధాకృష్ణన్ చిత్రపటాన్ని శ్రీ దెందుకూరి అప్పారావు 116 రూపాయలకు పాడారు. శ్రీ మంతెన వెంకట్రామరాజు 116 రూపాయలు సమర్పించారు. ఈ సందర్భంలో రక్షణనిధికి మొత్తం 580 రూపాయలవరకు వసూలయింది. శ్రీ మంతెన అప్పలరాజు వందన సమర్పణ చేశారు.

అధ్యక్షుడు శ్రీ రొండా నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ కె. రంగారావు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి ముందు తేనీటి విందు యేర్పాటయింది.

'విజయవాడలో కూరల దినోత్సవం'

6 వ తేదీ ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

విజయవాడ, నవంబర్ 3—విజయవాడలో 6 వ తారీఖున 'కూరగాయల దినోత్సవం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఈ ఉత్సవాన్ని ప్రారంభిస్తారు. నీటి పారుదల, వ్యవసాయశాఖ మంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టరు ఈ ఉత్సవంలో పాల్గొంటారు. ప్రతి గృహస్థు తమ ఇళ్లలోని దొడ్లలో కూరగాయలు పెంచటం, ప్రజలతో కూరగాయల పండించటం పట్ల ఆసక్తి కలుగచేయటం ఈ ఉత్సవం యొక్క ఉద్దేశం.

ఇటీవల ముఖ్యమంత్రి, ఆఫీసు కాంపౌండులలోను, నివాస గృహాల కాంపౌండులలోను కూరగాయలు పెంచమని ఒక విజ్ఞప్తిచేశారు. బంగళాలలోని పూలతోటలను పర్చిక జయళ్లను కూరల మళ్లుగా మార్చాలని కూడ పేర్కొనబడింది. ఈ సందర్భంలో ఒక కాయకూరల ప్రదర్శనం ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ టి. వెంకటరామిరెడ్డి కృషి చేస్తున్నారు. ఇప్పటికిప్పుడే విత్తనాలు, మొక్కలు నర్సరీలు చేయటం ద్వారా ఆయన పట్టణంలో వంద ఇళ్లలో కూరగాయపాదులు ఏర్పాటు చేశారు. సూర్యారావుపేటలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో కావలసినవారికి కూర విత్తనాలు లభించగలవని ఆయన తెలియచేస్తున్నారు.



యూనియన్ టక్కు, గనుల శాఖామంత్రి, శ్రీ అహోబిల లక్ష్మీనరసింహస్వామి దేవాలయ పునరుద్ధరణ సంఘాధ్యక్షులు శ్రీ సింగం చెంచి రెడ్డి అధ్యక్షతన విజయవాడలోని ఎమిటీ హోటల్ దేవాలయ పునరుద్ధరణ చేయదలచిన భాగాలను చూపించే వ్యాన్లను లాంఛనాలు 2వ [illegible] శ్రీ [illegible] శాఖామంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రారంభించారు చూడవచ్చు

రస్టన్

విద్యుచ్ఛక్తికి శ్రేయోభివృద్ధికి

హారిజంటల్ అండ్ వర్టికల్ ఇంజనులు ఇండియాలో తయారు



IHR 5½ b.h.p. 550 r.p.m.

మీరు యెల్లప్పుడు సమృద్ధిగా...సంవత్సరమంతా రస్టన్ ఇంజనులో... విద్యుచ్ఛక్తి, శ్రేయోభివృద్ధి అంతా మీదే. ఇది మొదలు మీరు ప్రకృతి కరుణముపై ఆధారపడ నక్కర లేదు. మీకు విద్యుచ్ఛక్తికోతలేవుండవు. మీ వద్ద రస్టన్...సంపూర్ణ విశ్వాసముంచదగిన రస్టన్ యెడతెగక విద్యుచ్ఛక్తిరస్టన్ మీ వద్ద వున్నదో...రస్టన్‌తో మీరు మీరు చూచులను పంట పొలములుగా మార్చి నిండువంటలు పొందవచ్చును. మీ వ్యావసాయక పారిశ్రామిక పరిశమ నమ్మకముగా పొందగలదు. నేర్పుగ, పొదుపుగ, నమ్మకముగ పనిచేసే రస్టన్ హారిజాంటల్, మరియు వర్టికల్ ఇంజనులు అనేక విధములైన వ్యావసాయక, పారిశ్రామిక ప్రయోజనములకు అనువర్తనమైనవి. గ్రీవ్స్ వారుచేసే అమ్మకం-తనువాత-సర్వీసులో రస్టన్ ఇంజనులు మీ యింటిముందుకు విద్యుత్తు శ్రేయోభివృద్ధి తేగలవు.

ఇంజనుల వివరములు: హారిజాంటల్ 5½-18 bhp వర్టికల్ (నీటితో చల్లబడునవి-గాలితో చల్లబడునవి) 5-75 bhp



IVTH 7½ b.h.p. 1500 r.p.m.

గ్రీవ్స్ కాటన్ అండ్ కంపెనీ లి

19 సెకండ్ లైన్ బీచ్ మద్రాస్ 1

ఇండియా హౌస్ ట్రిటి రోడ్ కోయంబత్తూరు

పరేమైవాన్ రోడ్ హైదరాబాద్

Sold & Serviced by GREAVES

Ajanta GC 63-8 TEL

పొగాకు పండించు రైతులకు హెచ్చరిక

మేలురకపు బ్యారను పొగాకు మాత్రమే విదేశీ ఎగుమతులకు యోగ్యమైనది

బ్యారను పొగాకు పల్లపు ప్రదేశములలోను, చెరువు గర్భములలోను, చవిటి భూములలోను, మాగాణి (ఊడ్పు) భూములలోను, పండించరాదని ఎన్నియో పర్యాయములు హెచ్చరించియున్నాము. అట్టి పొగాకు గిడ్డంగులలో నిల్వయుంచినపుడు త్వరితముగా రంగును కోల్పోవుటయేగాక కాల్చుకూడ సరిగా లేక పొగాకుకు యితర ముఖ్యమైన సులక్షణములు లేక యుండును.

విదేశీ ఎగుమతులకు, స్వదేశీ వినియోగమునకు ఎల్లప్పుడూ నాణ్యమైన పొగాకును అందుబాటు చేయటయే మా లక్ష్యము. కావున రాబోవు సీజను కొనుగోలులో కూడ నాణ్యతగల పొగాకును మాత్రమే ఎంచుకొని ఖరీదు చేసెదమనియూ, వేళ్ళలో ఏ మాత్రము వాంఛనీయముకాని పొగాకు కలసియున్నచో, అట్టి పొగాకును కొనని కొనమనియూ యిందు మూలముగా హెచ్చరించుచున్నాము.

నాణ్యత ప్రపంచ వ్యాపారములో మంచి ప్రతిఫలం యిచ్చును.

ప్రపంచ పొగాకు వాణిజ్యములో ప్రస్తుతము తీవ్రమైన పోటీ యున్నదు. మన దేశమునకు దిగుమతి పెక్కుచు విదేశమారక ద్రవ్యం అవసరము. విదేశముల పోటీని ఎదుర్కొని మన దేశపు ఎగుమతిని వృద్ధిచేసి విదేశీ మారక ద్రవ్యం సంపాదించుటకు ఒకే ఒక మార్గం. ప్రపంచములో యింతవరకూ చెడు సంపాదించిన మన పొగాకు శ్రేష్ఠతను, నాణ్యతను కాపాడుకొనుట.

నాణ్యత లాభము. నాణ్యతను పాటించుడి

ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్

రక్షణ మంత్రిత్వ శాఖ (DGI)

డిఫెన్స్ ప్రొడక్షన్ డిపార్టుమెంటు

డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ కలెక్షన్, సివిల్స్, సివిల్స్ రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ అకౌంట్స్ ఆఫీసర్ మరియు ఇన్‌స్పెక్టరేట్ ఆఫ్ హెచ్‌వీహెల్స్, అవడీలందును ఈ క్రింద తెలిపిన ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. 1 జనవరి, 1966 నాటికి వయోపరిమితి నిర్ణయించిన పరిధిలో యుండవలయును. షెడ్యూల్డ్ కులములు/తెగల అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితి 5 సంవత్సరముల వరకు పొడిగింపబడగలదు. మిలటరీ సిబ్బందికి మరియు మిలిటరీ పెన్షనర్లకు వయోపరిమితి లేదు. కాని వారికి 1 జనవరి, 1966 నాటికి 55 సంవత్సరముల వయసు మించియుండరాదు. ప్రత్యేకమైన అర్హతలు, అనుభవము గల అభ్యర్థులకు పౌర్వప్రాధాన్య నిబంధనము యివ్వబడుచున్నది.

(ఎ) 6 పోర్టర్ మెన్: రెండు ఖాళీలు షెడ్యూల్డ్ కులములవారికి రిజర్వుచేయబడినవి. జీతము: 450—25—575. వయోపరిమితి: 20—35 సంవత్సరములు. అర్హతలు: మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ లేక మెకానికల్ / ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమాతోబాటు ఆటోమాటిక్ ఫీల్డునందు 2 సంవత్సరముల అనుభవము లేక బి. ఎస్‌సి.తోపాటు ఆటోమాటిక్ ఫీల్డునందు పర్యవేక్షణ హోదాలో 5 సంవత్సరముల అనుభవము లేక మెట్రిక్యులేషన్‌తో బాటు ఆటోమొబైల్ ఫీల్డునందు పర్యవేక్షణహోదాలో 10 సంవత్సరముల అనుభవము.

(బి) 14 అసిస్టెంట్ పోర్టర్: 1 ఖాళీ షెడ్యూల్డ్ తెగలకు, 3 ఖాళీలు షెడ్యూల్డ్ కులములకు రిజర్వుచేయబడినవి. జీతము: రు. 370—20—450—25—500. వయోపరిమితి: 19—35 సంవత్సరములు. అర్హతలు: మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ లేక ఆటోమొబైల్/ డిప్లొమాతోబాటు ఆటోమాటిక్ ఫీల్డునందు ఒక సంవత్సరము అనుభవము లేక బి. ఎస్‌సి.తోపాటు ఆటోమొబైల్ ఫీల్డునందు పర్యవేక్షణహోదాలో 3 సంవత్సరముల అనుభవము లేక మెట్రిక్యులేషన్‌తో ఆటోమొబైల్ ఫీల్డునందు పర్యవేక్షణ హోదాలో 7 సంవత్సరముల అనుభవము.

(సి) 10 వార్డ్‌మన్ గ్రేడ్ I: రెండు ఖాళీలు షెడ్యూల్డ్ కులములకు రిజర్వుచేయబడినవి. జీతము: రు. 335—15—485. వయోపరిమితి: 18—35 సంవత్సరములు. అర్హతలు: మెకానికల్ ఇంజనీరింగ్‌నందు డిగ్రీ లేక ఆటోమొబైల్/ మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమాతోబాటు ఆటోమొబైల్ ఫీల్డునందు కొంత అనుభవము. లేక బి.ఎస్‌సి.తోపాటు ఆటోమొబైల్ ఫీల్డునందు 2 సంవత్సరముల అనుభవము. లేక మెట్రితోపాటు ఆటోమొబైల్ ఫీల్డునందు 5సంవత్సరముల అనుభవము.

(డి) 16 వార్డ్‌మెన్ గ్రేడు II: (షెడ్యూల్డ్ కులములకు 3 ఖాళీలు రిజర్వుచేయబడినవి) జీతము రు. 250—10—290—15—380. వయోపరిమితి: 18—35 సంవత్సరములు. అర్హతలు వార్డ్‌మెన్ గ్రేడు I లో తెలిపిన విధముగనే.

(ఇ) 4 మూవర్ కైజర్స్ టెక్నికల్ గ్రేడు II: షెడ్యూల్డ్ కులములకు/తెగలకు ఒక్కొక్కటి చొప్పున రిజర్వుచేయబడినవి. జీతము: రు. 205—7—240—8—280. వయోపరిమితి: 18—35 సంవత్సరములు. అర్హతలు: బి. ఎస్‌సి. లేక మెకానికల్ / ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా లేక ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌నందు కొంత అనుభవము లేక మెట్రిక్‌తోపాటు ఆటోమొబైల్ ఫీల్డునందు 4 సంవత్సరముల అనుభవము.

(ఎఫ్) 11 సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్లు: రెండు ఖాళీలు షెడ్యూల్డ్ కులములవారికి రిజర్వుచేయబడినవి. జీతము రు. 325—15—475—ఇబి—20—575. వయోపరిమితి: 20—35 సంవత్సరములు. అర్హతలు: మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ లేక మెకానికల్ / ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమాతో ఆటోమొబైల్ ఫీల్డునందు 2 సంవత్సరముల అనుభవము. లేక ఎం. ఎస్‌సి. (ఫిజిక్స్) / బి. ఎస్‌సి. (ఆనర్స్) (3 సంవత్సరముల కోర్సు) (ఫిజిక్స్ మెయిన్‌గాను, మాథెమాటిక్స్ సబ్సిడరీగా)తో మెకానికల్ / ఫిజికల్ లేబరేటరీ లేక ఒక పారిశ్రామిక సంస్థయందు ఒక సంవత్సరము అనుభవము.

(జి) 5 జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్లు గ్రేడు I: (షెడ్యూల్డ్ కులములు/తెగల అభ్యర్థులకు ఒక్కొక్కటి చొప్పున రిజర్వుచేయబడినవి). జీతము: రు. 210—10—290—15—320—ఇబి—15—425. వయోపరిమితి 18—35 సంవత్సరములు. అర్హతలు: బి. ఎస్‌సి. లేక మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ లేక మెకానికల్ / ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమాతో ఆటోమొబైల్ ఫీల్డునందు కొంత అనుభవము.

(హెచ్) 4 జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్లు గ్రేడు II: (షెడ్యూల్డ్ కులములు/తెగల అభ్యర్థులకు ఒక్కొక్క ఖాళీ చొప్పున రిజర్వుచేయబడినవి) జీతము: రు. 150—5—160—8—240—ఇబి—8—280—10—300. వయోపరిమితి: 18—35 సంవత్సరములు. అర్హతలు: బి. ఎస్‌సి. లేక మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ లేక మెకానికల్ / ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా.

13 డ్రాఫ్ట్స్‌మన్ గ్రేడు I: ఒక ఖాళీ షెడ్యూల్డ్ తెగలకు, 3 ఖాళీలు షెడ్యూల్డ్ కులములవారికి రిజర్వుచేయబడినవి). జీతము: రు. 335—15—425. వయోపరిమితి: 21—35 సంవత్సరములు. అర్హతలు: మెకానికల్ ఇంజనీరింగ్‌నందు డిగ్రీతోపాటు డ్రాయింగ్ ఆఫీసునందు కొంత అనుభవము. లేక మెకానికల్ / ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌నందు డిప్లొమాతో డ్రాయింగ్ ఆఫీసునందు 3 సం॥ అనుభవము. బి.ఎస్‌సి.తో డ్రాయింగ్ ఆఫీసులో 3సం॥ అనుభవము.

(ఇ) 6 డ్రాఫ్ట్స్‌మన్ గ్రేడు II: (షెడ్యూల్డ్ కులములకు రెండు ఖాళీలు రిజర్వుచేయబడినవి. జీతము: రు. 250—10—290—15—380. వయోపరిమితి: 20—35 సంవత్సరములు. అర్హతలు: మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ, లేక మెకానికల్ / ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా లేక బి. ఎస్‌సి.తోపాటు డ్రాయింగ్ ఆఫీసునందు 2 సంవత్సరముల అనుభవము లేక బి. ఎస్‌సి.తోపాటు డ్రాయింగ్ ఆఫీసునందు 5 సంవత్సరముల అనుభవము.

(కె) 18 డ్రాఫ్ట్స్‌మన్ గ్రేడు III: ఒక ఖాళీ షెడ్యూల్డ్ తెగలకు, 3 ఖాళీలు షెడ్యూల్డ్ కులముల అభ్యర్థులకు రిజర్వుచేయబడినవి. జీతము: రు. 205—7—240—8—280. వయోపరిమితి: 18—35 సంవత్సరములు. అర్హతలు: మెకానికల్ / ఆటోమొబైల్ ఇంజనీరింగ్ / మెకానికల్ డ్రాఫ్ట్స్‌మన్‌షిప్‌నందు డిప్లొమా లేక బి. ఎస్‌సి.తో డ్రాయింగ్ ఆఫీసునందు కొంత అనుభవము లేక జి. ఎస్‌సి.లో డ్రాయింగ్ ఆఫీసునందు 3 సంవత్సరముల అనుభవము లేక మెట్రిక్‌లో డ్రాయింగ్ ఆఫీసునందు 4 సంవత్సరముల అనుభవము.

(ఎల్) 15 డ్రాఫ్ట్స్‌మన్ గ్రేడు IV: ఒక ఖాళీ షెడ్యూల్డ్ తెగలకు 3 ఖాళీలు షెడ్యూల్డు కులములకు రిజర్వుచేయబడినవి. జీతం: రు. 150—5—175—6—205—ఇబి—7—240. వయోపరిమితి 18—35 సం॥. అర్హతలు: మెకానికల్/ఆటోమొబైల్ ఇంజనీరింగ్/మెకానికల్ డ్రాఫ్ట్స్‌మన్ షిప్‌లో డిప్లొమా లేక డిప్లొమా లేనివారు డ్రాయింగ్ ఆఫీసులో 3 సంవత్సరము అనుభవము మరియు పరీక్షలో ఉత్తీర్ణులు కావలెను.

(ఎం) 2 అసిస్టెంట్—కమ్—ఫోటోగ్రాఫర్: (ఒక ఖాళీ షెడ్యూల్డ్ తెగలకు రిజర్వుచేయబడినది). జీతము: రు. 335—15—425. వయోపరిమితి: 21—35 సంవత్సరములు. అర్హతలు: డిగ్రీతోపాటు ఫోటోగ్రఫీ లేక సైన్సెస్‌లో 5 సంవత్సరముల అనుభవము లేక ఈ క్రింది వాటిలో 15 సంవత్సరముల అనుభవము:

ఎ) మెకానికల్ డ్రాయింగ్‌పర్పస్‌లందు ఫోటోగ్రఫీపై పరిజ్ఞానము.

బి) మెకానికల్ ఎక్విప్‌మెంట్ యొక్క జనరేటర్, పర్‌స్పెక్టివ్ మరియు ఎక్స్‌ప్లోడెడ్ వ్యూలు తీయుటలో సామర్థ్యము.

సి) ఫోటోగ్రాఫీలో స్పెషల్ రిపోర్టన్ మరియు డెవలప్‌మెంట్‌లో పరిజ్ఞానము.

డి) చిత్రములతోనూ మిశ్రమంతోనూ విద్యావిషయమైన డ్రాయింగులను, పెయింటింగ్‌లను చిత్రించుటలో సామర్థ్యము, లలిత కళలతో పరిజ్ఞానము.

ఇ) పోస్టర్లు, ప్రకటనలు, పరకములు పగైరాలను డిజైనులు వ్రాయుటలో సామర్థ్యము.

పై ఉద్యోగములకు జీతముతోపాటు సాధారణ అలవెన్సులు యివ్వబడును. షెడ్యూల్డు కులములు/తెగల అభ్యర్థులు రిజర్వుచేయబడిన ఖాళీలకు తగిన పై అర్హతలు కలవారు అభినందనీయదల పరచు ఖాళీలు రిజర్వుచేయబడినవిగా గమనించబడును. తగు శక్తిసామర్థ్యములు కలవారి నిష్పక్షపాతములో ఉద్యోగములలో మందునే నియమించబడుటకు అవకాశములు గలవు. ప్రస్తుతమునకు పై ఉద్యోగములో తాత్కాలికము. కాని కాలనిర్ణయము లేకుండ పరకు పొడిగించబడవచ్చును. ఖాళీసంఖ్య ఎక్కువచేయు అవకాశములు గలవు.

దరఖాస్తులలో (ఎ) పేరు మరియు చిరునామా. (బి) దరఖాస్తు చేయబడిన ఉద్యోగము. (సి) పుట్టిన తేది మరియు స్థలము. (డి) జాతీయత. (ఇ) ప్రస్తుతము చేయుచున్న చేసిన ఉద్యోగము, సంస్థపేరు, ఉద్యోగ కాలము, జీతము, అలవెన్సులు పగైరా వివరములు. (ఎఫ్) అర్హత మరియు అనుభవము. (జి) సాధారణ, సాంకేతిక విద్యార్హతలు. (హెచ్) షెడ్యూల్డు కులములు/తెగలు చెందినవారా? పగైరా వివరములతోను, యోగ్యత (పత్రములను, సర్టిఫికెట్లను (ఫోటో కాపీలు జతపరచిన దరఖాస్తులు డిప్టీ డిస్ట్రక్టర్, డిపి ఇన్‌స్పెక్టరేట్ ఆఫ్ స్టోర్స్, అహ్మదాబాద్ వారికి 15 నవంబరు 1965 తేదీకి మించకుండ చేరవలయును.

పై అన్ని ఉద్యోగములకు ఇంటర్వ్యూలకు పిలువబడిన అభ్యర్థులకు వారి సాధారణ నివాసస్థలమునుండి ఇంటర్వ్యూ జరుగు స్థలమువరకు వారు ప్రయాణము చేసిన తరగతి (రెండవ తరగతి (ఆర్డినరి వరకు) రాయితీపు సింగిల్‌ఫార్డ్ ఇవ్వబడును. అప్పట్లో రైల్వే నిబంధనల ననుసరించి కన్సెషనల్ ఫార్డ్‌లు పుచ్చుకున్నచో ఆ సౌకర్యమును ఉపయోగించుకొనవలయును. ఎన్నిక కాబడిన అభ్యర్థులు ఏదో చోటుకు తమ స్వంత ఖర్చులో ప్రయాణము చేయవలెను. డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రెయినింగ్, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజులందు పేరును నమోదు చేయబడిన అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వబడును.

DA-II (471)/65.

సిక్కిం మహారాజా భారత సైనిక సంక్షేమం కోసం 10 వేల రూపాయల చొప్పున చూర్చు ప్రాంతం ప్రధాన సైన్యాధికారి లెఫ్టినెంట్ జనరల్ మానెక్‌షాకు ఇటీవల సిక్కింలో అందజేశారు.

జైసాల్మర్ రంగంలో పోరు రగిలే పరిస్థితి

మండలికి ఉథాంట్ నివేదిక

బ్యూరాక్రసీమతి, నవంబర్ 2:

రహీమయూర్ ఖాన్, జైసాల్మర్ రంగంలో అక్టోబర్ 30 నుంచి నెలకొన్న పరిస్థితి విషమంగా వున్నట్లు సమితి పరిశీలకుల నుంచి అందిన తాజావార్తలవల్ల తెలుస్తున్నదని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ భద్రతా మండలికి సమర్పించిన కొత్త నివేదికలో పేర్కొన్నారు.

పాకిస్తానీయులు మయిల్‌జార్‌నుంచి నాట్, కెర్రిసింగ్‌కోటలకు పురోగమిస్తున్నారని, వీరి స్థానాన్ని శత్రువులు భారత్ అదీనంలోవున్న పులియాగ్రామంపైకి పురోగమిస్తున్నారు, పాకిస్థాన్ గోటారు నుంచి పైబులిడిక పైపు పయనిస్తున్నారని అక్టోబర్ 30 న తేదీన భారత్ ఫిర్యాదుచేసినట్టు నివేదిక తెలిపింది.

పాకిస్తాన్ జట్‌బిజారాం గజవాలా ప్రాంతంగుండా పిరికిపట్టు కూడా పరిశీలకులు ధృవపరచారు.

పాక్ ఆక్రమిత ప్రాంతం శాంఘర్వాపై భారత్ దాడిజరిపినట్టు పాకిస్తాన్ చేసిన ఫిర్యాదుల నివేదిక పేర్కొన్నది. వివాదగ్రస్త ప్రాంతానికి భారత గస్తీదళం పంపబడింది, దాడికి ఎట్టి ఉత్తర్వు ఇవ్వబడలేదని, అయితే ఆత్మరక్షణార్థం ఆ కొన్నదాడికి ఆదేశించడం జరిగిందని ఈ ఫిర్యాదుకు భారత్ ఇచ్చిన సమాధానం కూడా ప్రస్తావించబడింది.

గోటారుప్రాంతంలో అక్టోబర్ 31 వ తేదీన మర్డ్లీ కాల్పులు జరిపినట్లు పాకిస్తాన్ ఆరోపించింది. కాని పరిశీలకులు దీనిని ధృవపరచలేదు.

సమితి పరిశీలకుల్లోనుండి సబ్‌మేజర్ జనరల్ మెక్‌డొనాల్డ్ అక్టోబర్ 31 వ తేదీన ఉథాంట్ వద్దకు సైన్యాధికారులను సందేశాలు పంపుతూ, ఈ ఏడారి ప్రాంతంలో అస్థిరతను గురించి పేర్కొన్నారని తెలుపబడింది.

ప్రస్తుతంవున్న స్థావరాలనుండి నాత్రం ముందుకు కదలినా విపత్కర పరిణామాలతో పోరాటం మర్డ్లీ కొనసాగుతుందని, అందువల్ల దాడులను నిరోధించేందుకై ప్రస్తుత స్థావరాలనుంచి కదలవలసిన నేపథ్యం ఉత్పన్న చేయాలని ఉభయపక్షాలను మెక్‌డొనాల్డ్ విజ్ఞప్తి చేశారు.

భారతీయులు పిప్లిగ్రామం నుంచి పారులను తరిమివేసినట్టు పాకిస్తాన్ చేసిన ఫిర్యాదును పరిశీలకులు ధృవపరచరు. పాకిస్తాన్ గ్రామమైన నకారిదాపుంచి హిందూ మరుంబాలు తరిమివేయబడుతున్నారని, పిప్లి గ్రామంపై పాకిస్తాన్ దాడిజరిపిందని భారత్ చేసిన ఫిర్యాదుపై ఇంకా దర్యాప్తు సాగుతున్నది.

ఇరుదేశాలలో సంఘటనలను గురించి కూడా ఉథాంట్ తమ నివేదికలో పేర్కొన్నారు.

ధోమెల్—జాసుదా: ఈ రంగంలో పాకిస్తాన్ రెండుసార్లు యుద్ధవిరమణను ఉల్లంఘించినట్టు, భారత్ ఒకసారి యుద్ధ విరమణను ఉల్లంఘించినట్టు ఈ నివేదిక ధృవపరచింది. అక్టోబర్ 17 వ పాకిస్తాన్ సేనలు జరిపినట్టు తొలుత గుర్తించిన భారతీయ స్థావరంపై కాల్పులు జరిపినవి. అక్టోబర్ 21 వ తారీఖున సమీపంలోగల భారతీయ పోస్టులపై కాల్పులు జరిపినవి. ఒక భారత సైనికుడు గాయపడ్డాడు. అక్టోబర్ 13 వ భారత శతఘ్నిదళం జరాపంథ, జరాగ్రామంపై కాల్పులు జరుపగా ఇద్దరు పాక్ సైనికులు మరణించారు. మరి ఇద్దరు గాయపడ్డారు.

కొట్టిమూసేరా: భారతీయ శతఘ్ని దళాలు అక్టోబర్ 20 వ ఈ రంగంలోని మూడు పాకిస్తాన్ స్థావరాలపై మూడు సార్లు కాల్పులు జరిపినవి. అక్టోబర్ 20, 29 తేదీలలో జాఫర్‌రంగంలో పాక్ దళాలు భారతీయ స్థావరాలపై కాల్పులు జరిపినవి. అదేసమయంలో భారతీయ శతఘ్ని దళాలు కూడా కాల్పులు జరిపినవని, అయితే ఎవరుమొదట కాల్పులు ప్రారంభించారో చెప్పడం సాధ్యం కాదని పరిశీలకులు పేర్కొన్నారు. కొట్టిమూసేరా రంగంలో పాక్ స్థావరంపై భారతీయదళాలు అక్టోబర్ 30 వ కాల్పులు జరిపినవి.

జమ్మూ, జాసా: అక్టోబర్ 27 వ తేదీ రాత్రి అల్వార్‌రైల్వేస్టేషన్‌కు దక్షిణంగా వున్న ప్రాంతంలో పాకిస్తాన్ దళాలు మందుగుండు సామగ్రి పాతిపెట్టినట్టు భారత్ తరఫున, కాశ్మీరు ప్రజలలోనూ ఒక అభిప్రాయం కలదు. అయితే పాకిస్తాన్ సంపూర్ణతను, 'పాలకవర్గం కక్షమందు కాశ్మీరు సమస్యకు పరిష్కారం కనుగొనడం' అనే విషయాలను పరిశీలిస్తే, పాకిస్తాన్ అనేక విధాలుగా ఆలోచించి, ఆచరించి, ఆ అభిప్రాయాలను తొలగించుకోవలసి వుంటుందని అయన అన్నారు.

ఈ కార్యక్రమం ప్రకారం వెంటనే రాబోయే సంవత్సరం క్రింద అదనంగా 25 లక్షల నుంచి 30 లక్షల ఎకరాల సాగులోకి రాగలదని అయన చెప్పారు.

లక్షోదీవుల నుంచి మాల్దివ్‌దీవులకు బియ్యం, గోధుమలు పప్పులు పరిస్థితి మెరుగు పడినదని శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొంటూనూ, మార్కెట్‌లోకి ఈ సరుకులు రావటంలో అవకతవకలు ధరలు తగ్గినవని అన్నారు.

సంవత్సరంలో ఈ కాలంలో గోధుమ, పప్పుల ధరలు తగ్గటం అసాధారణ విషయమని అయన చెప్పారు.

ఆహార సంస్థల శాఖ ప్రతినిధి పరిశీలనలో వాషింగ్టన్ వెళ్ళినట్టు వచ్చిన వార్తలను గురించి ప్రశ్నించగా ప్రస్తుతం అమెరికాకు ప్రతినిధి వర్గాన్ని పంపే ఆలోచన తమ మంత్రిత్వ శాఖకు లేదన్నారు.

దీర్ఘకాలిక ప్రాతిపదికపై పి. ఎల్. 480 క్రింద అమెరికా నుంచి పప్పులు అందటానికి తగినా, కశ్మీరు ప్రజలలోనూ ఒక అభిప్రాయం కొనసాగుతున్నదని, సంబూద్రిపాద్ తమ ప్రకటనలో పేర్కొన్నారు.

పాకిస్తాన్‌దాడిని ఎదుర్కొనటంలో తమ పార్టీ సహకరించగలదని, అయితే 'గత పద్దెనిమిది సంవత్సరాలుగా పాకిస్తాన్ ఆధీనంలోవున్న భూభాగాలపై దాడికి జరిపే చర్యకు తమపార్టీ అంగీకరించదని సంబూద్రిపాద్ తమ ప్రకటనలో వివరించారు.

యుద్ధ మనస్తత్వం విడిచి పాక్‌తో ఒప్పందానికి రావాలి

—సంబూద్రిపాద్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 3: యుద్ధప్రకటిత మనస్తత్వానికి లొంగిపోక, పాకిస్తాన్‌తోనే కాక చైనాతోకూడా వివాదాలు శాంతియుతంగా పరిష్కరించుకునేందుకు కృషి చేయవలసిందని, అతివాద కమ్యూనిస్టు పార్టీవారు బుధ శ్రీ సంబూద్రిపాద్ పేర్కొన్న పార్టీ పేరిట ఒక ప్రకటనలో ప్రజలను కోరారు.

జమ్మూ—కాశ్మీర్‌ల ప్రతిపత్తికి, భారత్‌లోని యితర రాష్ట్రాల ప్రతిపత్తికి భేదం లేదని, అధికార ప్రతినిధులు చేస్తున్న ప్రకటనలు అవాస్తవికమైనవని, కాశ్మీరులను స్వస్థలానికి భారత్‌కు, పాకిస్తాన్‌కు మధ్య ఎన్నో పర్యాయాలు జరిగాయని శ్రీ సంబూద్రిపాద్ అన్నారు.

1964 లో జమ్మూలో షేక్ అబ్దుల్లాపైన్నున్న కేసును ఉపసంహరించివేయడం, అతడిని పాకిస్తాన్ వెళ్ళనివ్వటం, కాశ్మీర్ భవిష్యత్తు ఒక రాజకీయ సమస్యగా అప్పట్లో ప్రభుత్వం గుర్తించినట్లు సూచన చేస్తున్నట్టు అన్నారు.

లండువల్ల, పాలకవర్గం చెబుతున్నట్లు కాశ్మీరుసమస్య లేదనటంవల్ల కలిగే ప్రయోజనమేమీలేదు అన్నారాయన.

అక్రమ ప్రవేశమును తరిమివేసి, భారత భూభాగాన్ని పాకిస్తానీయుల నుంచి రక్షించటంలో పాటు, ఉభయ దేశాల మధ్య అవిశ్వాసమును శాంతియుత పద్ధతులద్వారా పరిష్కరించుకోవాలని అయన కోరారు.

ఈ విషయంలో పార్టీలో వివిధాభిప్రాయాలున్నవనీ, దాన్ని అధిగమించేందుకు సాధ్యమైనంత ఎక్కువగా అభిప్రాయాల సేకరణ చేశామనీ శ్రీ సంబూద్రిపాద్ అన్నారు.

దీర్ఘకాలికమైన యుద్ధానికి ప్రజలను సంసిద్ధం చేయటంవల్ల ఉత్పత్తి, సంపత్తి, కరువు, ప్రగతి పాకర్యాలు తదితర ఆర్థిక రంగ కార్యకలాపాలు, పొరుగుదేశాల సుశిక్షిత ఆధునిక ఆయుధాలు కలిగిన సైన్యాన్ని ఎదుర్కొనవలసివిలుగా, సర్దుబాటు చేయవలసి శ్రీ సంబూద్రిపాద్ చెప్పారు.

అలా సర్దుబాట్లు చేయటంవల్ల రాజకీయ అస్థిరత్వం పరిస్థితి ఏర్పడి, పాలక వర్గం భారత్‌కు గర్వకారణంగా చెబుతున్న 'పార్లమెంటరీ ఆర్థికవ్యవస్థ' తెచ్చితింటుందని శ్రీ సంబూద్రిపాద్ అన్నారు.

సంపూర్ణతను నిష్పక్షం చేయటంవల్ల భారత్‌లోనూ, పాకిస్తాన్‌లోనూ 'సామ్రాజ్యవాదులు' తమ ఎత్తుగడలు సాధించేందుకు అవకాశం లభిస్తుందనీ, భారత్, చైనాల సంపూర్ణతను, 'పాలకవర్గం కక్షమందు సైనిక సహాయం మెరిపించటానికి' వారు వినియోగించుకున్నవారని అయన అన్నారు.

అన్ని విషయాలనూ పరిశీలిస్తే, పాకిస్తాన్ చేసిన ఫిర్యాదును సమితి పరిశీలకులు ధృవపరచారు.

అక్కడ ఉభయపక్షాల మధ్య కాల్పులు కూడా జరిగినవి. ఈ మందుగుండుసామగ్రి భారత్‌సేనలు తొలగించేస్తుండగా కాల్పులు ఆరంభమైనవని, పరిశీలకులేకాక ఈ మందుగుండు సామగ్రి తొలగించేందుకు వెళ్ళినట్టయితే కాల్పులు జరిగివుండేవికావని పరిశీలకులు చెప్పారు.

లాహోర్—భాసా వార్త: అక్టోబర్ 31 వ తేదీన భారతీయదళాలు ఒక పంటెవద్ద కాల్పులు జరిపినవని పాకిస్తాన్ చేసిన ఫిర్యాదును గురించి పరిశీలకులు దర్యాప్తు చేస్తూ, ఉభయపక్షాలు కూడా కాల్పులు జరిపినట్టు అంగీకరించినవని, అయితే ఎవరు మొదట కాల్పులు ప్రారంభించారో నిర్ణయించడం సాధ్యం కాదని చెప్పారు. నవంబర్ 1 వ తేదీన మరొకచోట జరిగిన కాల్పులలో ఒక భారతీయ సైనికుడు మరణించాడు. ఈ సంఘటనపై దర్యాప్తు జరుగుతున్నది.

వచ్చే ఏడాది వ్యవసాయ పథకాలకు రు. 268 కోట్లు కేటాయింపు: శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

న్యూఢిల్లీ, నవంబరు 2: ఆహార రంగంలో క్లిష్ట పరిస్థితిని అధిగమించడానికి ప్రభుత్వం తలపెట్టిన పథకాలను గురించి కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సేడ్యమీ మరిస్తూ వ్యవసాయ కార్యక్రమాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు 1966—67లో రు. 268 కోట్ల రూపాయలు యివ్వాలని కేంద్రం తలపెట్టినదని అన్నారు.

వ్యవసాయ పథకాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనివ్వడం కారణంగా ఎక్కువ మొత్తం కేటాయింపు అవసరమైనదని, స్వల్పకాలంలో పూర్తి అయే నిర్వ నీటి పారుదల పథకాలకు కూడా పెట్టుబడి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని అయన వెల్లడించారు.

ఇంతకు ముందు ఒక పంట మాత్రమే పండే ప్రాంతాలలో రెండు మూడు పంటలు పండించేందుకు వీలుగా గట్టిపడ్డ స్థాయిలో నీటి వినియోగానికి ఉద్దేశించిన కార్యక్రమం పట్ల ప్రభుత్వం అధిక శ్రద్ధ చూపుతున్నదని కూడా అయన వెల్లడించారు.

ఈ కార్యక్రమం ప్రకారం వెంటనే రాబోయే పంటల క్రింద అదనంగా 25 లక్షల నుంచి 30 లక్షల ఎకరాల సాగులోకి రాగలదని అయన చెప్పారు.

లక్షోదీవుల నుంచి మాల్దివ్‌దీవులకి బియ్యం, గోధుమలు పప్పులు పరిస్థితి మెరుగు పడినదని శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొంటూనూ, మార్కెట్‌లోకి ఈ సరుకులు రావటంలో అవకతవకలు ధరలు తగ్గినవని అన్నారు.

సంవత్సరంలో ఈ కాలంలో గోధుమ, పప్పుల ధరలు తగ్గటం అసాధారణ విషయమని అయన చెప్పారు.

ఆహార సంస్థల శాఖ ప్రతినిధి పరిశీలనలో వాషింగ్టన్ వెళ్ళినట్టు వచ్చిన వార్తలను గురించి ప్రశ్నించగా ప్రస్తుతం అమెరికాకు ప్రతినిధి వర్గాన్ని పంపే ఆలోచన తమ మంత్రిత్వ శాఖకు లేదన్నారు.

దీర్ఘకాలిక ప్రాతిపదికపై పి. ఎల్. 480 క్రింద అమెరికా నుంచి పప్పులు అందటానికి

ఎస్. టి. రామారావుకు రేనాలిలో సన్మాన సన్నాహం

రేనాలి, నవంబర్ 3—ప్రముఖ సినీ నటుడు శ్రీ ఎస్. టి. రామారావు తమ బృందంతో రేపల్లె తాలూకా రాష్ట్రంలో పర్యటించు సందర్భంలో అయనకు ఘనంగా అభ్యర్థించి సన్మానించేందుకు స్థానిక సినీమా ఎగ్జిబిటర్స్ సమావేశంలో నిర్ణయించారు. స్వరాజ్య థియేటర్‌లో ఒకటిన ఈ సమావేశానికి శ్రీ ఎస్. తెలగారావు అధ్యక్షత వహించారు.

కార్యదర్శి ఎస్. తెలగారావు (అధ్యక్షుడు) వి. ఎల్. కె. ప్రసాద్ (కోశాధికారి), ఎస్. వి. పరిపూర్ణరావు (జస్టిస్)గారలతో కార్యవర్గాన్ని ఎన్నుకుని, సన్మానానికి చురుకుగా ఏర్పాట్లు చేస్తున్నారు.

సర్వోత్తమ బ్రాండ్
పోవిథిన్
ప్లాస్టిక్ సంచులనే
వాడండి.
తయారు చేయువారు
సర్టెల్ ఇండస్ట్రీస్
గాంధీనగరం * విజయవాడ 3

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by Radhakrishna at the Andhra Patrika Press, Gandi Nagar, Vijayawada-3, Editor: S. Sambhu Prasad. Phone. Vijayawada 2667 & 2660.